అక్షరం
ADVERTISING HERE
ప్రకటనలకు(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409

www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 18 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 272 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

వెయిటింగ్ లిస్ట్‌కు మంగళం పాడబోతున్న రైల్వే..!

12లో

మేడిగడ్డపై పూర్తి వివరాలివ్వండి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం తన నివాసంలో నీటిపారుదల శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నీటిపారుదల రంగం పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల ఖర్చులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలన్నారు.

ఇతర రాష్ట్రాలతో జల వివాదాలకు సంబంధించి కృష్ణా ట్రిబ్యునల్ వద్ద వినిపించాల్సిన వాదనలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. యాసంగి పంటలకు నీళ్లిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నీటి లభ్యత, ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు.

అంతర్రాష్ట్ర జల వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించి వీలైనంత త్వరగా పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా

సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈఎన్‌సీ మురళీధర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో 11 మంది

ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆయా అధికారులు బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను విపత్తు నిర్వహణ శాఖకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో పురపాలక ముఖ కార్యదర్శిగా దాన కిశోర్‌ను నియమించింది. అలాగే ఆయనకు హెచ్‌ఎండీఏ, సీడీఎంఏ కమిషనర్‌గా అదనపు బాధ్యలు అప్పగించింది. ఇక విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేశం నియమించిన ప్రభుత్వం.. ఆయనకు కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పింది.

అటవీశాఖ, పర్యావరణశాఖ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ బదిలీ చేయగా.. ఆమెకు ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఆర్అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి కేఎస్ శ్రీనివాసరాజును నియమించింది. జీఏడీ కార్యదర్శిగా రాహుల్ బొజ్జాకు బదిలీ చేయగా.. ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు ఇచ్చింది. వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శిగా క్రిస్టినా, జలమండలి ఎండీగా సుదర్శన్‌రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా టీకే శ్రీదేవి, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శిగా వాకాటి కరుణను బదిలీ చేసింది. నల్గొండ కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌ను వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ నియమించింది.

ఘోర ప్రమాదం..

61 మంది దుర్మరణం..!

త్రిపోలి: సముద్రంలో ఘోరం జరిగింది. మహిళలు, చిన్నారులు సహా మొత్తం 86 మందితో వెళ్తున్న పడవ బలమైన అలల తాకిడికి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 61 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. వారు బతికి ఉండే అవకాశం లేదని, మరణించి ఉంటారని లిబియా అధికారులు చెబుతున్నారు. పడవలోని మరో 25 మందిని రెస్క్యూ టీమ్స్ సురక్షితంగా బయటికి తీసుకొచ్చాయి. ఆదివారం ఉదయం లిబియా తీరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

నైజీరియా, గాంబియా తదితర ఆఫ్రికా దేశాలకు చెందిన వారు యూరప్ కంట్రీస్‌కు వలస వెళ్లేందుకు లిబియా నుంచి పడవలో బయలుదేరారు. మొత్తం 86 మందితో బయలుదేరిన పడవ లిబియా తీరంలో సముద్రంలో బోల్తా పడింది. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన

రాష్ట్రంలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ..

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్



12లో

మళ్లీ విజృంభిస్తున్న కరోనా..

యాత్రికులకు అడ్వయిజరీ జారీ

12లో

మరోవారం రోజులు వర్షాలే..

హెచ్చరించిన ఐఎండీ..!

12లో

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు

తెలంగాణ వాసుల మృతి..

అయ్యప్ప దర్శనానికి వెళ్లి వస్తుండగా ఘటన

12లో

క్యాడెట్స్‌కు ట్రెడిషన్, ఇన్నోవేషన్ అవసరం

: రక్షణ మంత్రి రాజ్‌నాథ్

12లో

రాష్ట్రంలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ..

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో తొమ్మిది మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పీ విశ్వప్రసాద్‌ను అడిషనల్ ట్రాఫిక్ కమిషనర్‌గా బదిలీ చేసింది. హైదరాబాద్ సిట్, క్రైమ్ జాయింట్ సీపీగా ఏవీ రంగనాథ్, వెస్ట్ జోన్ డీసీపీగా ఎస్‌ఎం విజయ్‌కుమార్, హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా జోయల్ డేవిస్, నార్త్ జోన్ డీసీపీగా రోహిని ప్రియదర్శిని, హైదరాబాద్ సీసీఎస్ డీసీపీగా ఎన్ శ్వేత, సిటీ ట్రాఫిక్-1 డీసీపీగా ఎల్ సుబ్బారాయుడును బదిలీ చేసింది.

నిఖితా పంత్, గజరావ్ భూపాల్, చందనాదీప్తిలను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా.. ఇటీవలనే తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆదివారం 11 మంది ఐఏఎస్‌లతో పాటు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఐదుగురు నాన్ కేడర్ అధికారుల బదిలీ

ప్రభుత్వం నాన్ కేడర్ ఎస్పీలను సైతం ప్రభుత్వం బదిలీ చేసింది. వెయిటింగ్‌లో ఉన్న ఎన్ వెంకటేశ్వర్లును సిటీ ట్రాఫిక్-3 డీసీపీగా నియమించింది. హైదరాబాద్ ట్రాఫిక్-3 డీసీపీగా ఉన్న డీ శ్రీనివాస్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. రాచకొండ రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీబాలాదేవిని టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నియమించింది. మాదాపూర్-సైబరాబాద్ డీసీపీ సందీప్‌ను రైల్వేస్ అడ్మిన్ ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. రాఘవేంద్రరెడ్డిని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.

క్యాడెట్స్‌కు ట్రెడిషన్, ఇన్నోవేషన్ అవసరం

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లకు ట్రెడిషన్, ఇన్నోవేషన్ అవసరమని.. రెండింటి సమ్మేళనంతో సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఆదివారం కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరిగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పరేడ్‌లో 213 మంది యువ పైలట్లు సైనిక విన్యాసాలు చేశారు. వీరితోపాటు ఇతర దేశాల సైనికాధికారులు పాల్గొన్నారు. పిలాటస్ పీసీ-7 ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్, సుఖోయ్-30, సారంగ్ హెలికాప్టర్లతో చేపట్టిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లకు రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో కొత్త కొత్త ఇన్నోవేషన్లు వస్తున్నాయని, వాటిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతికతపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని సూచించారు. కుటుంబానికి, బంధువలకు, స్నేహితులకు, పండగలకి అన్నింటికీ దూరంగా ఉండి శిక్షణను పూర్తి చేసుకున్నారని, అదే శ్రద్ధతో భవిష్యత్తులోనూ పనిచేయాలని చెప్పారు. క్యాడెట్లపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. దేశ గౌరవం, భద్రత ఆధారపడి ఉన్నందని, కావున అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమాన్ని ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి పర్యవేక్షించారు.

ఘోర ప్రమాదం..

ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (%×ూవీ%)’ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జువారా పట్టణ సమీపంలో బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు వెల్లడించారు.

కాగా, ఇప్పుడు ప్రమాదం జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితం కోసం చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ దేశాలకు వలస వెళ్లేందుకు ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల ఏటా వేల మంది యూరప్ కంట్రీస్‌కు వలసపోతున్నారు. నియంత గఢాఫీ మరణాంతరం లిబియాలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆ భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో యూరప్‌కు చేరుకోవాలనుకుంటున్న వారంతా లిబియా తీరం నుంచే బయల్దేరుతున్నారు.

అంతేగాక మానవ అక్రమ రవాణాదారులకు కూడా లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రికా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వారిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. వారిపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. వారి నుంచి డబ్బును లాక్కుంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసుల మృతి..

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

తమిళనాడు రాష్ట్రం మదురైలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ములుగు జిల్లాకు చెందిన ముగ్గురు అయ్యప్ప భక్తులు మృతి చెందారు. శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లి వస్తుండగా తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. కేరళ మదురై ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ముగ్గురు అయ్యప్ప దీక్షాపరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. శబరిమల నుంచి తిరిగి వస్తున్న క్రమంలో మద్రాస్ బైపాస్ రోడ్డులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వెయిటింగ్ లిస్ట్‌కు మంగళం పాడబోతున్న రైల్వే..!

ఇకపై అందరికీ బెర్తులు కన్ఫర్మ్..!

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

దేశంలోనే పెద్ద ప్రజా రవాణా వ్యవస్థ భారతీయ రైల్వే. అందుకే రైల్వేను లైఫ్‌లైన్‌గా పిలుస్తుంటారు. నిత్యం కోట్లాది మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా వేలాది రైళ్లను నడుపుతున్నది. ప్రస్తుతం రైళ్లలో రద్దీకి ప్రస్తుతం ఉన్న రైళ్లు ఏమాత్రం సరిపోవడం లేదు. అయితే, ప్రయాణానికి ముందస్తుగా టికెట్లను బుక్ చేసుకుంటుంటారు. అత్యవసర సమయాల్లో వెళ్లేందుకు తత్కాల్ కొన్ని అందుబాటులో ఉంచుతున్నా.. వాటికి డిమాండ్ భారీగా ఉంటున్నది. అదే సమయంలో భారీగా వెయింట్ ఉంటుంది. దీంతో చాలా మంది ఇబ్బందులకు

బియ్యం ధరలకు లెక్కలు..

క్వింటాకు 800 వరకు పెరిగిన రేటు

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

వర్షాభావ పరిస్థితులు.. సాగర్ ఎడమ కాల్వకు తక్కువ మొత్తంలో సాగు జలాలు.. తుపాన్ ప్రభావం.. తక్కువ మోతాదులో ధాన్యం దిగుబడులు.. ఇలా కారణం ఏదైతేనేం.. బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి.. అమాంతం పెరిగి ఆకాశాన్నంటుతున్నాయి.. ధరలు గరిష్ఠంగా రూ.800 వరకు పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. వానకాలంలో రైతులు జిల్లావ్యాప్తంగా 3,10,000 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ ఏడాది 2,83,000 ఎకరాల్లో మాత్రమే సాగు చేపట్టారు. క్వింటా హెచ్‌ఎంటీ రకం బియ్యానికి ప్రస్తుతం మార్కెట్‌లో రూ.5,000 ధర పలుకుతున్నది. అలాగే రా బియ్యం క్వింటాకు రూ. 4,700 నుంచి రూ.4,800 వరకు డిమాండ్ ఉన్నది.

జిల్లాలో బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల కాకపోవడంతోపాటు వర్షాభావ పరిస్థితులు, తుపాన్ కారణంగా ఈ ఏడాది పంట ఎక్కువగా దెబ్బతిన్నది. దిగుబడులు అమాంతం తగ్గాయి. ఆ ప్రభావం బియ్యం ధరలపై పడినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. గత నెలకు ఈ నెలకు క్వింటా బియ్యం ధరలు గరిష్ఠంగా రూ.800 వరకు పెరిగాయి. గత వానకాలంలో రైతులుజిల్లావ్యాప్తంగా 3,10,000 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ ఏడాది 2,83,000 ఎకరాల్లో సాగు చేపట్టారు.

ధరల పెరుగుదల ఇలా..

ప్రస్తుతం మార్కెట్‌లో జైశ్రీరాం రకం ధాన్యం క్వింటా ధర రూ.3,500 ఉండగా, హెచ్‌ఎంటీ రకం ధాన్యం రూ.3,200, తెలంగాణ సాంబ (ఆర్‌ఎన్‌ఆర్) రూ.3,100 రూ.3200, బీపీటీలు రూ.2,800, జేజే రకం రూ.2,500 పలుకుతున్నది. ఇవే రకాల ధాన్యానికి గత నెలలో రూ.300 వరకు ధర తక్కువగా ఉన్నది. అలాగే హెచ్‌ఎంటీ రకం బియ్యం ధర క్వింటాకు రూ.5,000 ఉండగా , రా బియ్యం క్వింటా రూ. 4,700 రూ.4,800 పలుకుతున్నది.

వంతెన నిర్మాణ పనులపై మంత్రి తుమ్మల సీరియస్

ఖమ్మం : భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని చెప్పారు వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు.

దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని, చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు.

పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో 65 కోట్లు విడుదల కాగా 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు.

పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చేయొద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఎన్ హెచ్ ఈ ఈ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్ది ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో ఇవాల్టి నుంచి ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం నుంచి 30 రోజులపాటు జరుగనున్న ఈ వేడుకల్లో భాగంగా ప్రతీ రోజు వేకువజామున 4.30 నుంచి 5.15 గంటల వరకు ఆలయ ముఖమండపంపై ఉత్తర భాగంలోని హాలులో అమ్మవారికి వేంచేపు వేసి తిరుప్పావై నిర్వహించారు.

అదేవిధంగా గోదాదేవి వ్రతపర్వ, మార్గళి, పాశురాల పఠనం నిర్వహించనున్నారు. జనవరి 14న రాత్రి 7 గంటలకు గోదాదేవి కల్యాణం, 15న ఉదయం ఒడిబియ్యం సమర్పణ జరుగుతుందని ఆలయ ఈవో గీత తెలిపారు. ఆదివారం కావడంతో యాద్రి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలైన్లలో వేచివున్నారు. ఈ నేపథ్యంలో ఉచిత దర్శనానికి 2 గంటల సమయం పడుతుండగా, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతుంది.

భద్రతామండలిపై సభ్య దేశాలు పట్టు వదులుకోవు.. విదేశాంగశాఖ మంత్రి ఫైర్

భద్రతా మండలిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ‘ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్సీ)’ ఒక పాత క్లబ్ వంటిదని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పట్టు కోల్పోతామనే భయంతోనే భద్రతా మండలి సభ్య దేశాలు.. కొత్త దేశాలకు సభ్యత్వం ఇవ్వడం లేదని బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ అన్నారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు భద్రతా మండలిలో సంస్కరణలు తేవాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయని అన్నారు. ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలకు శ్రీకారం చుట్టక పోవడం వల్లే ప్రపంచ వేదికలపై ఐరాస ప్రభావం తగ్గుతున్నదని స్పష్టం చేశారు.

‘ఒక విధంగా ఐరాసలో మానవ వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఈ వైఫల్యాలు ప్రపంచానికి హాని కలుగుతున్నాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారంలో ఐరాస అంతంత మాత్రమే. భద్రతామండలిపై తమ నియంత్రణ కొనసాగించడానికే సభ్య దేశాలు భావిస్తాయి. మరింత దేశాలకు సభ్యత్వం కల్పనపై వాటికి ఆసక్తి లేదు. భద్రతా మండలిలో ఆయా దేశాల కార్యకలాపాలను ఎవరైనా ప్రశ్నించడం సభ్యదేశాలకు నచ్చదు’ అని అన్నారు. ఐరాస భద్రతా మండలిలో సంస్కరణల కోసం 200 దేశాల్లో చాలా దేశాలు సానుకూలంగానే స్పందించాయని చెప్పారు.

మళ్లీ విజృంభిస్తున్న కరోనా..

సింగపూర్‌లో కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నది. రోజువారీ కొత్త కేసుల సంఖ్య వేగంగా పెరుగుతున్నది. గత వారం నమోదైన కొత్త కేసులతో పోల్చితే డిసెంబర్ 3 నుంచి 9వ తేదీ వరకు ఈ వారం నమోదైన కొత్త కేసుల సంఖ్య భారీగా పెరిగింది. గత వారం 32,035 కొత్త కరోనా కేసులు నమోదు కాగా ఈ వారం ఏకంగా 56,043 కొత్త కేసులు నమోదయ్యాయి.

దాంతో సింగపూర్ ఆరోగ్యశాఖ వివిధ దేశాల నుంచి అక్కడికి వచ్చే యాత్రికుల కోసం అడ్వయిజరీ జారీ చేసింది. కొవిడ్-19 కేసులు మళ్లీ పెరుగుతున్నందున టూరిస్టులు, దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రద్దీ ప్రాంతాలలో ముఖానికి మాస్క్ ధరించాలని ఆదేశించింది. దగ్గు, జలుబు వంటి సమస్యలతో బాధపడుతున్నవారు ఇంటిపట్టునే ఉండాలనీ, అస్వస్థతకు గురైన వారిని సందర్శించేటపుడు మాస్క్ ధరించాలని సిఫార్సు చేసింది.

విమాన ప్రయాణాలు చేసేవారు విమానాశ్రయాల్లో తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, ప్రయాణంలో ఆరోగ్య బీమా తీసుకోవాలని సింగపూర్ సర్కారు కోరింది. దేశంలో కొత్త కేసులు గత వారం కంటే 75 శాతం పెరిగాయని పేర్కొంది. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, వృద్ధులు.. ఫ్లూ టీకాలను, కొవిడ్ బూస్టర్ డోసులను తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు.

మరోవారం రోజులు వర్షాలే..

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)

ఇటీవల మిగ్‌జాం తుఫాను ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు కురిశాయి. దీంతో తమిళనాడు రాజధాని చెన్నై నగరం నీట మునిగింది. ఈ వానల నుంచి ఇప్పటికీ జనం కోలుకోక ముందే.. మరోసారి వర్షాలు దంచికొడుతున్నాయి. దక్షిణ తమిళనాడులో పలుచోట్ల ఆదివారం భారీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. తిరునెల్వేలీ నగరం, రూరల్ తిరునల్వేలి ప్రాంతాల్లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి.

ఆకస్మిక వరదలతో తిరునల్వేలీ అర్బన్, రూరల్ వీధుల్లోకి వరద చేరింది. తిరునెల్వేలి జిల్లాలోని పాపనాశం, మణిముత్తర్ డ్యామ్‌లలో నీటిమట్టం పెరిగింది. తామిరబరణి నది పరివాహక ప్రాంతంలో అతి భారీ వర్షం కురిసిన కారణంగా ఆకస్మిక వరద రావడంతో నీటిమట్టం వేగంగా పెరిగింది. దీంతో నీటిని దిగువకు విడుదల చేయాలని సీఎం స్టాలిన్ ఆదేశించారు. ఆదివారం పశ్చిమ కనుమల్లోని మంజోలై కొండల్లోని ఊతులో 16.9 సెంటీమీటర్లు, కక్కాచిలో 15, మంజోలైలో 13.5 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

ఇదిలా ఉండగా.. రాబోయే వారం రోజుల పాటు తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాలకు తమిళనాడు అతలాకుతలం అవుతున్నది. మిగ్‌జాతం తుఫాను తమిళనాడు ఉక్కిరిబిక్కిరి చేసింది. తాగునీటికి సైతం జనం ఇబ్బందులుపడుతున్నారు. మళ్లీ భారీ వర్షాలు కురుస్తుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలి

హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)



రెండు నెలల్లో హైదరాబాద్‌లో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలని సిటీ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు సీపీ కార్యాలయంలో హైదరాబాద్ సీటీ పోలీసు బృందంతో సమావేశం అయ్యారు. కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..“డ్రగ్సని పూర్తిగా కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టాలి. సిటీలో డ్రగ్స్, గంజాయి మాట వినపడద్దు. నిజమైన బాధితుడికి మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ వర్తిస్తుంది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. పోలీస్ కమిషనర్ పేరు చెప్పి పైరవీలు చేసే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయి” అని కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఇటీవల హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.

జీవితం జీవించడానికే,ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం

-బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష

AROGYA MITHRA
Voluntary Welfare Organisation
SUICIDES PREVENTION PROGRAMME

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

జీవితం జీవించడానికే నని,ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జీ పెద్దపల్లి దాసరి ఉష పేర్కొన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి వెంగంటి శుభ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆత్మహత్యల పై జరిగిన అవగాహన సదస్సులో ఉష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడట%శీ% అభినందనీయమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, వినయ్, ప్రణవ్, వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు నిరసన

-మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఆటో ఎక్కడం లేదు

- ఫైనాన్స్ కట్టడానికి ఇబ్బంది పడుతున్నాం
- ఇక కుటుంబాలను ఎలా పోషించుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పై ఆటో డ్రైవర్లు ఆగ్రహం

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 17 అక్షరం న్యూస్:

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, హామీలతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేలాదిమంది ప్రయాణికులను గమ్య స్థలాలకు చేర్చుతూ స్వయం ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో మహిళలందరికీ ఉచిత ప్రయాణం కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన చెందారు. తమ కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని లేని పక్షంలో తమ పోరాటాన్ని మరింత ఉధృత్వం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి చాందు, ఉపాధ్యక్షులు మేకల కుమార్, క్యాషియర్ అల్లెంకి అశోక్ కుమార్ ఆటో యూనియన్ సభ్యులు బర్ల తిరుపతి, చల్ల చంద్రమౌళి, ఎండి రఫీక్, మందల ఓదెలు, లింగమూర్తి, నాగరాజు, కార్తీక్, శేఖర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా పరామర్శ.

హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 17,అక్షరం న్యూస్.

నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందిన ఎరుకల వినయ్ పార్థివ దేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి అంతిమ యాత్రలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే మృతిచెందిన బి.ఆర్.ఎస్ నాయకులు రావుల పెద్ద సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి చల్లా ధర్మారెడ్డి నివాళులు అర్పించారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు తెలిపారు. వారి వెంట పరామర్శించిన వారిలో నడికూడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నర్సక్కపల్లి సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి, నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్రావు, బిఆర్ఎస్ నాయకులు సూదాటి వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్

కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్17(అక్షరం న్యూస్):ఆదివారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో వార్డు సభ్యులు రేగుల సురేష్ కళ్యాణి ల వివాహరిసెప్షన్ కు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఇక్కడ ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య,సర్పంచ్ కాయిత రాములు,సొసైటీ చైర్మన్ బిళ్ల వెంకట్ రెడ్డి,డైరెక్టర్ రాంరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న డా.పగడాల శ్రీనివాస్

సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 17 (అక్షరం న్యూస్):-

అంతర్జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న డా.పగడాల శ్రీనివాస్ ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సామాజిక సేవ సంస్థ 21 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో బుద్దాల కన్వెన్షన్ హాలు తాడేపల్లిగూడెం ఆంధ్ర ప్రదేశ్ నందు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి చేతుల మీదుగా డా. పగడాల శ్రీనివాస్ అంతర్జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు వనిత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీ లక్ష్మి పాల్గొనడం జరిగింది. డాక్టర్ పగడాల శ్రీనివాస్ మాట్లాడుతు సేవారంగంలో నేను చేసిన కృషికి అంతకుముందు 2 జాతీయ అవార్డులు, డాక్టరేట్ అవార్డు మరియు ఈరోజు అంతర్జాతీయ అవార్డు రావటం చాలా సంతోషంగా ఉంది ఇకముందు కూడా నేను సేవారంగంలో మరింత బాధ్యతగా తీసుకొని సేవ కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు ఈ అంతర్జాతీయ అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పెన్షనర్ డే సన్మానాన కార్యక్రమాలలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

Venue : Railway Community Hall
D.S. NAKARA
RLY. PENSIONERS AS

హనుమకొండ జిల్లా / పశ్చిమ నియోజకవర్గం / అక్షరం న్యూస్ :

హన్మకొండ 51 వ డివిజన్ లో ఆవోపా ఆర్య వైశ్య వధూవరుల తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హన్మకొండ యూనిట్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. గత ప్రభుత్వం తమ సమస్యలను పెడచెవిన పెట్టిందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ యొక్క డిమాండ్లను పరిష్కారానికి కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్య పి.ఆర్.సి. కి సంబంధిచిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నేను మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నాడు.

పెన్షనర్స్ రైల్వే ఉద్యోగులను సన్మానించిన నాయిని..

కాజీపేట రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు శాలువాలతో సన్మానించిన అనంతర మీరు అందరూ నాకు సహాయ సహకారాలు అందించి నా గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాజీపేట రైల్వే ఉద్యోగస్తులకు,రిటైర్డ్ ఉద్యోగస్తులకు నేను ఎల్లప్పుదూ అందుబాటులో ఉంటానని, అదేవిధంగా రైల్వే సమస్యలు, రిటైర్డ్ ఉద్యోగులకు ఏమయినా సమస్యలు ఉంటే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అద్యక్షులు సంగమయ్య, సెక్రెటరీ కె.వి.రావు, కోశాధికారి కె. ఐలయ్య, ఏం.డి.జహాంగీర్, కె. సమ్మెయః, ఎసఏం. అఫ్జర్, పి. యాదయ, డి. సురేందర్, ఎస్. రాములు, బి. వెంకటేశ్వర్లు తోపాటు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హన్మకొండ యూనిట్ అధ్యక్షుడు ఎం. మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్, రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, కార్యదర్శి ప్రభాకర్, సంజీవ రెడ్డి. శంకరయ్య, డాక్టర్ వెంకట్ రెడ్డి, సదానంద చారి, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి విద్యార్థిని ప్రతిభ

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 17 అక్షరం న్యూస్

ఈ నెల15న శుక్రవారం రోజున శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన బీఎస్సీ ఎంపీసీఎస్ ఫిఫ్త్ సెమిస్టర్ చల్ పూరి చందన ఎస్ జిపిఏ 9.12 సాధించడం జరిగింది ఎస్ జిపిఏ 8.0 పైన 82 మంది విద్యార్థులు సాధించడం జరిగింది వీరిని కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపల్ జే రవీందర్ మరియు అధ్యాపకులు విద్యార్థిని పుష్ప గుచ్చం అందించి అభినందించారు

అంగరంగ వైభవంగా జూలపల్లి లో శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి శోభయాత్ర, కళ్యాణం

రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 17 అక్షరం న్యూస్:

పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి శోభాయాత్ర, ఆదివారం కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు. ఈ శోభాయాత్రలో వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర ను గ్రామానికి చెందిన ఎలబోయిన యాదవ్ వంశస్థుల ఇంటి నుండి జూలపల్లి గ్రామపురవీధుల గుండా దేవాలయానికి తీసుకువచ్చి, అనంతరం స్వామివారి కళ్యాణం జరిపించారు. ఈ శోభాయాత్రలో దేవస్థాన ఆస్థాన ఒగ్గు పూజారులు, ఒగ్గుడోలు కళాకారులు, ఏల బోయిన చిన్న తిరుపతి యాదవ్, రాములు యాదవ్, పెద్ద తిరుపతియాదవ్, కుమార్ యాదవ్, రామ్మూర్తి యాదవ్, సురేష్ యాదవ్, నాగయ్య యాదవ్, లక్ష్మణ్ యాదవ్, కోలాట కళాకారులు భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్న వారందరికీ శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి దేవస్థానం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో చాకలి యుగంధర్ మృతి

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్17/అక్షరం న్యూస్:-

మండల పరిధిలో చాకలి యుగంధర్ కరెంట్ షాక్ తో మృతి. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా అయిజ పట్టణానికి చెందిన చాకలి యుగంధర్ వయసు (28) వారి ఇంటి నిర్మాణం పనుల్లో భాగంగా రోజు లాగే ఈరోజు ఉదయం గోడలకు వాటర్ క్యూరింగ్ చేసి మోటర్ బందు చేసే సమయంలో కరెంట్ షాట్ కొట్టి మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.చిన్న వయసులోనే యుగంధర్ మృతి చెందడంతో వారి భార్య తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు.

కరెంట్ షాక్ తో మృతి చెందిన చాకలి యుగంధర్ కి నివాళులు అర్పించిన కౌన్సిలర్ సీఎం సురేష్

శ్రీ గురుదత్త సేవా నిలయం
DONATE YOUR EYES

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్17/అక్షరం న్యూస్:-

మండల పరిధిలో కరెంట్ షాక్ తో మృతి చెందిన చాకలి యుగంధర్ కి నివాళులు అర్పించిన కౌన్సిలర్ సీఎం సురేష్ అయిజ పట్టణంలోని 17 వార్డుకు చెందిన చాకలి యుగంధర్ తన నూతన గృహానికి నీటిని పట్టుతుండగ ప్రమాధపువశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందగా వారిని పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కౌన్సిలర్ సీఎం సురేష్. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు.

వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు శివరాజ్,రమేష్, వెంకన్న,బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు మల్లికార్జున,మాజీ కౌన్సిలర్ మహేంద్ర,విరేష్, అంజి,నరేష్, శ్యామ్, తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు.

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్17/అక్షరం న్యూస్:-

మండల పరిధిలో శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన సదస్సు.ఆదివారం అయిజ పట్టణ కేంద్రంలోని మినీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసినటువంటి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కర్నూల్ ఆర్కా హాస్పిటల్ డాక్టర్ శరత్చంద్ర పల్మనాలజీ ఎండి గ్రామీణ వైద్యులకు సూచనలు,తగు జాగ్రత్తలు ప్రథమ చికిత్స పరంగా ఎదురయ్యే సమస్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు అయిజ మండల కార్యవర్గ సభ్యులు అయిజ మండల ఆర్ఎంపి హాజరు కావడం జరిగింది.

దళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కాశపోగు జాన్ ఘనంగా జన్మదిన వేడుకలు

-దళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కాశపోగు జాన్ జన్మదిన వేడుకలు సందర్భంగా

-అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్17/అక్షరం న్యూస్:-

మండల పరిధిలోదళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కాశపోగు జాన్ జన్మదిన వేడుకలు సందర్భంగా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ.అనంతరం అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ కాశపోగు జాన్,పుట్టినరోజు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డియర్ శ్రీకాంత్,తాలూకా అధ్యక్షుడు మునిస్వామి, ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాతా శిశు కేంద్రంలో పట్టణ యువకుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం శాలువ పూల మాల తో ఘనంగా సన్మానించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీ రాజు, తిరుమల్,గణేష్,పర్ష, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి కేసులపై చర్యలకు వెనుకాడం:సిద్ధరామయ్య

బెంగళూరు: అవినీతి కేసులపై తమ ప్రభుత్వం మౌన ప్రేక్షకునిలా చూస్తూ ఊరుకోదని, అవినీతికి ఎవరు పాల్పడినా వారిపై చర్యలు తీసుకుంటుందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదివారంనాడు తెలిపారు. బసవరాజ్ బొమ్మై సారథ్యంలోని గత బీజేపీ ప్రభుత్వంపై వచ్చిన 40 శాతం కమిషన్ల ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని, దోషులని తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు."రాష్ట్రంలో అవినీతికి సంబంధించిన ఏ కేసులపైన ప్రభుత్వం మౌనంగా కూర్చోదు. విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటాం" అని సీఎం చెప్పారు. కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు డ్రైవర్ ఉద్యోగాల కోసం లంచాలు అడుగుతున్నారంటూ వస్తున్న ఆరోపణలపై అడిగినప్పుడు, వాటిపై విచారణ జరుపుతామని జవాబిచ్చారు.కులగణన అశాస్త్రీయంగా ఉందన్న ఆరోపణలపై సీఎంను ప్రశ్నించినప్పుడు, వెనుకబడిన తరగతుల కమిషన్ ఇంకా ఎలాంటి నివేదిక ఇవ్వలేదని, నివేదిక రాకుండానే కొందరు అశాస్త్రీయం అంటూ కామెంట్లు చేస్తున్నారని ఆయన చెప్పారు. రిపోర్టులో ఏముందో తెలియకుండా ఊహాగానాలు చేయడం సరికాదని, ముందు నివేదిక రానీయండని ఆయన అన్నారు.

370 అధికరణపై సుప్రీంకోర్టు నిర్ణయం దేవుడి తీర్పేమీ కాదు.. మాజీ సీఎం సంచలన వ్యాఖ్య

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను కేంద్రం రద్దు చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్ధిస్తూ ఇటీవల ఇచ్చిన చరిత్రాత్మక తీర్పుపై జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ నిశిత విమర్శ చేశారు. సుప్రీంకోర్టు నిర్ణయం దేవుడి తీర్పేమీ కాదని అన్నారు. తాము ఇంకా ఆశ వదులుకోలేదని, తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

జమ్మూకశ్మీర్ నుంచి లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా విభజిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం చట్టబద్ధతను తాము సమర్ధిస్తున్నట్టు సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈనెల 11న ఇచ్చిన తీర్పులో పేర్కొంది. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు జరిపాలని భారత ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రప్రతిపత్తిని పునరుద్ధరించాలని పేర్కొంది. దీనిపై మెహబూబా ముఫ్తీ ఆదివారంనాడు స్పందిస్తూ, కోర్టు నిర్ణయాన్ని దేవుడి తీర్పుతో సమానంగా చూడలేమన్నారు.

"మేము ఇంకా అశ వదులుకోలేదు. జమ్మూకశ్మీర్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారు. ఎన్నో కష్టనష్టాలు చవిచూశారు. వాళ్లు మమ్మల్ని ఆశవదులుకోమంటున్నారు. ఓటమిని ఒప్పుకుని ఇంట్లో కూర్చోమంటున్నారు. ఇది ఎన్నటికీ జరగదు. మేము చివరి వరకూ పోరాడతాం. సుప్రీంకోర్టు తీర్పు దేవుడి తీర్పు కాదు. ఇదే సుప్రీంకోర్టు గతంలో రాజ్యాంగ సభ సిఫారసు లేకుండా 370వ అధికరణను తొలగించలేమని చెప్పింది. వాళ్లు కూడా జడ్జీలే. ఇవాళ వేరే జడ్జీలు తీర్పు చెపపారు. దీనిని దేవుడు తీర్పుగా మేము భావించలేం. మా పోరాటం కొనసాగుతుంది" అని మెహబూబా ముఫ్తీ చెప్పారు.

గ్యాంగస్టర్లపై పంజాబ్ పోలీసుల కొరడా..

ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురి అరెస్టు

పంజాబ్: గ్యాంగ్‌స్టర్లపై పంజాబ్ పోలీసుల వేట కొనసాగుతోంది. ఎన్‌కౌంటర్ తరహాలో వరుస ఘటనల్లో గ్యాంగ్‌స్టం ను అదుపులో తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం మోగా జిల్లాలో గ్యాంగ్‌స్టర్లపై విరుచుకుపడిన లక్కీ పటియల్ ముఠాకు చెందిన ముగ్గురిని పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. ముఠా సభ్యులకు, పోలీసులకు మధ్య కాల్పులు అనంతరం వీరిని అదుపులోనికి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.

ఘటన వివరాల ప్రకారం, మోగా జిల్లాలో పంజాబ్ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి బైక్‌పై వచ్చిన గ్యాంగ్‌స్టర్లను నిలువరించారు. వెంటనే అప్రమత్తమైన గ్యాంగ్‌స్టర్లు బైక్‌ను వెనక్కి తిప్పి పారిపోయేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని ఛేజ్ చేశారు. దీంతో బైక్‌ను రోడ్డుపక్కనే వదిలేసి పక్కనే ఉన్న పొలాల్లోకి ముఠా సభ్యులు పారిపోవడంతో పోలీసు టీమ్ కాల్పులు జరిపింది. దీంతో ప్రతికాల్పులకు ముఠా సభ్యులు దిగుతూనే చివరికి చేతులెత్తేశారు. ముఠా సభ్యులలో ఒకరు గాయపడ్డాడని, అయితే కాల్పుల వల్ల కాదని మోగా లాల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హరిందర్ సింగ్ తెలిపారు. అరెస్టు చేసిన ముఠా సభ్యుల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాల స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కాగా, పోలీసులపై దాడి జరిగితే కఠినంగా తిప్పికొడతామని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ హెచ్చరించిన నేపథ్యంలో గత 11 రోజుల్లో జరిగిన ఎనిమిదో ఎన్‌కౌంటర్ ఇది. మొహాలీ, పాటియాలాలో శనివారంనాడు రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇద్దరు కార్ల దొంగలు, ఒక హత్యకేసు నిందితుడు పట్టుబడ్డారు. ఈ రెండు ఘటనల్లో పట్టుబడిన ముగ్గురూ కాల్పుల్లో గాయపడినట్టు పోలీసులు తెలిపారు.

ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమిని ఊహించలేదు...

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ) ప్రతి ఎన్నికను ఇదే తుది సమరంగా భావించి పోరాడుతుందని, ఈ విషయాన్ని విపక్ష పార్టీలు గ్రహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగిన ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఆ పార్టీలో ఉత్సాహాన్ని నింపిందని, ఆ మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరాజయం ఏ మాత్రం ఊహించలేదని, ఇది ఆందోళన కలిగించే అంశమని అన్నారు. ఈ బలహీనతను కాంగ్రెస్ అగ్రనాయకత్వం పరిష్కరిస్తుందని తాను ఆశిస్తున్నట్టు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో చిందబంరం పేర్కొన్నారు.

నాలుగు పెద్ద రాష్ట్రాలైన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 40 శాతం ఓటింగ్ షేర్ నిలబెట్టుకుందని చిదంబరం చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఇది 45 శాతానికి పెరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. చివరి వరకూ ప్రచారం సాగించడం, బూత్ మేనేజిమెంట్, ఎన్నికల రోజు తప్పనిసరిగా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రప్పించడం వంటి అంశాలపై పార్టీ ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుందని సూచించారు. బీజేపీ అనుసరిస్తున్న పోలరైజేషన్, ముస్లిం-క్రైస్తవ వ్యతిరేక ప్రచారం, హైపర్ నేషనలిజంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని కాంగ్రెస్ దీటుగా సమాధానం ఇచ్చేందుకు తగిన వ్యూహరచన చేయాల్సి ఉంటుందన్నారు.

కులగణన కీలకాంశమే కానీ..

2024 ఎన్నికల్లో కులగణనను ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ భావిస్తుండటంపై అడిగినప్పుడు, అది కీలకమైన అంశమేనని, అయితే ఎన్నికల ఫలితాలను నిర్ధారించే అంశం కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బం అనేవి జాబితాలో ప్రధానాంశాలని, ఈ రెండూ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నట్టు ప్రతి సర్వేలోనూ వెల్లడవుతోందని చెప్పారు. పెద్ద నోట్ల రద్దు, ఎన్ఆర్‌సీ, సీఏఏ వంటివి రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఓట్ బ్యాంకుపై ప్రభావం చూపే అవకాశాలపై అడిగినప్పుడు, పెద్ద నోట్ల రద్దు పాతపడిన అంశమని అన్నారు. నల్లధనం పదేపదే పట్టుబడుతున్న సందర్భాల్లోనే పెద్దనోట్ల అంశం తెరపైకి వస్తుంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో లెక్కల్లోకి రాని రూ.1,760 కోట్ల నగదును ఈసీఐ సీజ్ చేసిందని గుర్తు చేశారు. ఎన్ఆర్‌సీ, సీఏఏలకు ప్రభుత్వ చురుకుగా పావులు కదిపి, అమలుకు ప్రయత్నిస్తే అవి కీలక అంశాలవుతాయని చెప్పారు.

గాలి మారొచ్చు...

2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తుందంటూ సర్వేలు చెబుతున్న జోస్యంపై చిదంబరం స్పందిస్తూ, బీజేపీకి అనుకూలంగా గాలులు ఉండవచ్చని, అయితే గాలులు దిశ మార్చుకోవచ్చని అన్నారు. అయితే, బీజేపీ ఏ ఎన్నికలను తేలిగ్గా తీసుకోదని, అదే తమ చివరి సమరంగా భావించి పోరాడుతుందని, ఆ పార్టీ పోరాట లక్షణాన్ని విపక్షాలు గ్రహించాల్సి ఉంటుందని సమాధానమిచ్చారు.

'ఇండియా' కూటమి సన్నాహకాలు, ప్రధాని అభ్యర్థిత్వంపై...

లోక్‌సభ ఎన్నికలకు ఇండియా కూటమి సన్నాహకాలను చిదంబరం ప్రస్తావిస్తూ, కూటమి నేతలు కనీసం 400 నుంచి 425 సీట్లకు బీజేపీతో పోరాడే అభ్యర్థులను గుర్తించాల్సి ఉంటుందని అన్నారు. ఇండియా కూటమి నేతల అంతర్గత చర్చల గురించి తాను వెల్లడించలేనని, అయితే ఎన్నికలకు మరో మూడు నెలల వ్యవధి మాత్రమే ఉందనే విషయాన్ని కూటమి నేతలు తప్పనిసరిగా గుర్తిస్తారని తాను చెప్పగలనని అన్నారు. కూటమి నేతలపై ప్రజల స్పందనకు అనుగుణంగానే ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉండాలని, దీని కంటే ముందు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో గెలవడమే కీలకమవుతుందని చిదంబరం అన్నారు.

శివాలయ పూజారిని అత్యంత కిరాతకంగా కాల్చిచంపిన దుండగులు, తీవ్ర ఉద్రిక్తత

పాట్నా: బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా దనపూర్ గ్రామంలో ఒక ఆలయ పూజారి ని అత్యంత పాశవికంగా దుండగులు కాల్చిచంపారు. కళ్లు పెరికేసి, మర్మావయాలు కోసేసి మృతదేహాన్ని పొదల్లోకి విసిరేశారు. శనివారంనాడు ఈ విషయం వెలుగులోకి రావడంతో స్థానికులు రెచ్చిపోయారు. పోలీసులపై రాళ్లదాడికి దిగడంతో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. దీంతో గోపాల్‌గంజ్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

సంఘటన వివరాల ప్రకారం, దనపూర్ జిల్లాలోని శివాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న మనోజ్ కుమార్ గత ఆరు రోజులుగా కనిపించకుండా పోయాడు. అతని సోదరుడు అశోక్ కుమార్ బీజేపీ మాజీ డివిజనల్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆలయానికి వెళ్లిన మనోజ్ కుమార్ కనపడకుండా పోవడంతో పోలీసులు విచారణ చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో శనివారం ఉదయం పూజారి మృతదేహం ఒక పొదల్లో కనిపించడంతో స్థానికుల్లో ఆగ్రహం కట్టెలు తెంచుకుంది. పోలీసు నిర్లక్ష్యానికి నిరసనగా వారిపై రాళ్లు రువ్వుతూ, హైవేపై ఉన్న పోలీసు వాహనాలకు నిప్పుపెట్టారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. విషయం తెలిసిన గోపాల్‌గంజ్ సదర్ సబ్-డివిజనల్ పోలీసు అధికారి ప్రాంజల్ అక్కడకు చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేశారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, తగినన్ని పోలీసు బలగాలను మోహరించామని చెప్పారు.

హత్యా ఘటనపై విచారణ జరుపుతున్నామని, పోలీసు అధికారులపై రాళ్లు రువ్విన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు.

కాగా, తన సోదరుడు ఎక్కడికో వెళ్లి ఉంటాడని, తిరిగి వస్తాడని అనుకున్నామని, ఇంత దారుణంగా హత్యకు గురవుతాడని అనుకోలేదని అశోక్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఫిర్యాదు చేసిన ఆరు రోజుల తర్వాత తన సోదరుడి మృతదేహం కనిపించిందని, ఎందుకు ఆయన చంపాల్సి వచ్చిందో, చంపినదెవరో ఇంతవరకూ తెలియలేదని అన్నారు. ఘటనపై విచారణ జరిపిస్తామని పోలీసులు, అధికారులు హామీ ఇచ్చినట్టు చెప్పారు.

ఈనెల18 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము పర్యటన

హైదరాబాద్: శీతాకాలం విడిది కోసం హైదరాబాద్‌లో ఈనెల18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటించనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కాన్వాయ్‌తో రిహార్సల్ అధికారులు నిర్వహించారు. హకీంపేట్ విమానాశ్రయం నుంచి బొల్లారం రాష్ట్రపతి నిలయం, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వరకు కాన్వాయిని అధికారులు రిహార్సల్ చేశారు. ఐదు రోజల పాటు హైదరాబాద్‌లో హైదరాబాద్‌లో ఉండనున్నారు. మళ్లీ తిరిగి ఈనెల 23వ తేదీన ఢిల్లీకి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వెళ్లనున్నారు.

ఓటమి గుణపాఠం నేర్పింది.

. కాంగ్రెస్ కోసం రేవంత్‌తో కలిసి పని చేస్తా

సంగారెడ్డి: అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ నుంచి పోటీ చేసి ఓటమి చవిచూసిన మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం) ఆయన మాట్లాడుతూ.. తాను సంగారెడ్డి నుంచి 5 సార్లు పోటీ చేశానని.. 3 సార్లు ప్రజలు తనను ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమిపై స్పందిస్తూ.. ఓటమి తనకు ఎన్నో గుణపాఠాలు నేర్పిందన్నారు.బలవంతుడు ఏదో ఒకరోజు బలహీనుడు కాకతప్పదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఐదేళ్లు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తానని స్పష్టం చేశారు."ఒక నాయకుడి ఓటమి పరిపాలనలో ఉన్న లోపాలను సమీక్షించుకొని భవిష్యత్తులో విజయాలు సాధించడానికి ముందడుగు వేసేందుకు దోహదపడుతుంది. ఓటమి నాకు ఎన్నో అనుభవాలు నేర్పింది. బలహీనుడు ఎప్పటికీ బలహీనుడిగానే ఉండిపోడు. వచ్చే 5 ఏళ్లు నాకు రెస్ట్ తీసుకోమని ప్రజలు తీర్పునిచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ 6 గ్యారెంటీలు సమర్థంగా అమల్లయ్యేలా చర్యలు తీసుకుంటా. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ పథకాలు అందేలా కృషి చేస్తా" అని జగ్గారెడ్డి అన్నారు.

హరీష్‌రావు పీవీపై ప్రేమ వలకపోస్తే.. ఆశ్చర్యంగా వుంది..

హైదరాబాద్: పీవీ నర్సింహారావు కాంగ్రెస్ వాదీ అని.. నిన్న (శనివారం) మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ప్రేమ వలకపోసి మాట్లాడడం ఆశ్చర్యంగా వుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పీవీ సీఎంగా, పీఎంగా పనిచేశారని, ఆయన ఏ పదవీ చేపట్టిన ఆ పదవీకి వన్నెతెచ్చారని కొనియాడారు. పీవీ అంతిమ యాత్ర హైదరాబాద్‌లో చేపట్టాలని కుటుంబసభ్యులే కోరారని, అన్ని లాంఛనాలతో గౌరవ వందనలతో చేశారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం బాధాకరమన్నారు.

నిన్న సభలో చర్చలు చూస్తుంటే..

ఉద్యమ పార్టీ అనిచెప్పుకునే బీఆర్ఎస్ నేతలు.. ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోతున్న మౌనంగా వున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. భద్రాచలంకు చెందిన 7 మండలాలు కోల్పోయామని, స్వార్థ పూరిత రాజకీయాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఈ విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. సీలేరు పవర్ ప్రాజెక్టు కోల్పోవడానికి కేసీఆరే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ ద్వారా 4వేల మెగా వాట్ల విద్యుత్ పొందే హక్కు ఉందన్నారు. కానీ 2600 మెట్ల వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆరోపించారు. ఐటీఐఆర్ తేవడంలో విఫలమయ్యారని, విభజన చట్టం హక్కులను సాధించడంలో ఫెయిలయ్యారన్నారు. విమర్శలు చేయడం బంద్ చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్‌గా చేసిందే బీఆర్ఎస్ అని, కాళేశ్వరం అవినీతి బయటపెడతామన్నారు. సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయం శుభపరిణామమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారన్నారు.

తగ్గిన ఉల్లిధర.. కిలో రూ.5 మాత్రమే...

చాదర్‌ఘాట్(హైదరాబాద్), (ఆంధ్రజ్యోతి): ఉల్లి గడ్డ ధర తగ్గింది. మహారాష్ట్ర, కర్ణాటక, మహబూబ్‌నగర్ నుంచి భారీగా సరుకు రావడమే ఇందుకు కారణమని మలక్‌పేట మార్గెట్ వర్గాలు పేర్కొన్నాయి. మార్కెట్‌లో శనివారం జరిగిన వేలం పాటలో కనిష్ఠ ధర కిలో రూ.5 పలికింది. గత సోమవారం మహారాష్ట్ర ఉల్లిగడ్డ కనిష్ఠ ధర రూ.10 పలకగా శనివారం కూడా ఇదే ధర పలికింది. మార్కెట్‌కు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి 18,090 క్వింటాళ్ల ఉల్లి రాగా మొదటి రకం కిలో రూ.30, రెండో రకం రూ.25, మూడో రకం రూ.5 పలికింది. మహబూబ్‌నగర్ నుంచి 105 క్వింటాళ్ల ఉల్లి రాగా మొదటి రకం కిలో రూ.20, రెండో రకం రూ.16, మూడో రకం రూ.5 పలికింది. కర్నూలు నుంచి 1215 క్వింటాళ్ల ఉల్లి రాగా మొదటి రకం కిలో రూ.18, రెండో రకం రూ.15, మూడో రకం రూ.5 పలికింది.

బహిరంగ మార్కెట్‌లో తగ్గని ధర...

మలక్‌పేట మార్కెట్‌లో జరిగిన వేలం పాటలో ఉల్లి కనిష్ఠ ధర కిలో రూ.5 పలుకుతుండగా బహిరంగ మార్కెట్‌లో రూ.30కు తగ్గడం లేదు. తోపుడు బండ్లపై కిలో రూ.30కు, కిరాణా షాపులు, సూపర్‌మార్కెట్లలో రూ.40 నుంచి రూ.50కు విక్రయిస్తున్నారు.

అభివృద్ధి -సంక్షేమం సమతూకం ఎలా?

మన ఉమ్మడి అవసరాల్ని తీర్చటానికి మానవ సమాజం ప్రభుత్వాలను సృష్టించింది. ప్రజాస్వామ్య సమాజంలో ప్రభుత్వాలు మన ద్వారా ఎన్నికవుతాయి. అయితే మనం ప్రభుత్వాన్ని ఎందుకు సృష్టించుకున్నామో ఆ లక్ష్యాన్ని పణంగా పెట్టి మనల్ని తాత్కాలికంగా సంతృప్తిపరచాలనే ఉబలాటం ఎన్నికల్లో పోటీ చేసేవారికి ఎప్పుడూ ఉంటుంది. మన సమాజంలో పేదరికం, అసమానత పెద్దఎత్తున ఉన్నాయి. కానీ పేదరికం బాధని తాత్కాలికంగా తగ్గించటం, ఓటర్లని సంతృప్తిపరచటం కోసం ప్రభుత్వాలు కేవలం తాత్కాలిక వ్యక్తిగత సంక్షేమం మీదే దృష్టి పెడితే, మనం భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం సమాజ ఉమ్మడి అవసరాలను నిర్లక్ష్యం చేస్తే, బాగా నష్టపోయేది, బాధలు పడేది పేదలే. వేగంగా ఆర్థికాభివృద్ధి జరగటమే పేదరికానికి అతి పెద్ద విరుగుడు. నాలుగు దశాబ్దాలపాటు ఆర్థిక రంగాన్ని నిరంతరాయంగా పరుగులెత్తించబట్టే చైనా పేదరికాన్ని నిర్మూలించగలిగింది. మన వనరులన్నీ రోజువారీ మనుగడకు, తాత్కాలిక సంక్షేమానికే పోతే ఆర్థిక రంగం నిలిచిపోతుంది, అభివృద్ధి ఉండదు. అభివృద్ధి లేకుండా, పెరుగుతున్న జనాభాతో, మనం మరింత పేదలమవుతాం. అభివృద్ధి ఉంటే సంక్షేమంపై ఖర్చుకి ప్రభుత్వానికి మరిన్ని పన్నుల ఆదాయాలుంటాయి. అభివృద్ధి, సంక్షేమం కలసికట్టుగా సాగాలనేది సుస్పష్టం.

సంక్షేమంతో కూడిన అభివృద్ధిని పెంచాలంటే, రెండు ప్రధాన ప్రశ్నలకు సమాధానం అవసరం. మొదటిది, సంక్షేమంపై మనం ఎంత ఖర్చు చేయగలంబీ రెండోది, పేదలకు సాయపడటానికి ఏ రకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలి. ప్రభుత్వానికి ఆదాయం మూడు వనరుల నుంచి వస్తుంది: మొదటిది, పన్ను ఆదాయాలు, సెస్సులు, ప్రజల నుంచి ప్రభుత్వం వసూలు చేసే ఫీజులుబీ రెండు, పెట్టుబడుల నుండి వచ్చే డివిడెండ్లు, ఆదాయం, ఆస్తుల అమ్మకంబీ మూడోది, అప్పులు. అప్పు తెచ్చిన డబ్బుని, పెట్టుబడి లాభాల్ని, ఆస్తుల అమ్మకాల్ని మనం రోజువారీ ఖర్చులకే వినియోగిస్తే, అప్పుల ఊబిలో కూరుకుపోతాం. ప్రభుత్వాలు దివాలా తీస్తాయి, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. విజ్ఞత గల కుటుంబాలు, కంపెనీలు, రోజువారీ ఖర్చును ప్రస్తుత ఆదాయాల నుంచే నిర్వహిస్తాయి. వీలైనంత ఎక్కువ డబ్బును పొదుపు చేస్తాయి. కానీ ప్రభుత్వంలో మాత్రం అప్పు తెచ్చిన డబ్బు సంపదను సృష్టించే పెట్టుబడులకు కాకుండా రోజువారీ వినియోగానికి వెళ్తోంది. దీనివల్ల ఎటువంటి అదనపు అభివృద్ధి, ఆదాయం లేకుండా భవిష్యత్తు మీద అప్పుల భారం పెరుగుతోంది.

చాలా రాష్ట్రాల్లో, జీతాలు, పెన్షన్లు, వడ్డీల చెల్లింపులు ఇప్పటికే సొంత ఆదాయాలను మించి ఉన్నాయి. దీంతోపాటు, రోజువారీ పరిపాలనా ఖర్చు. ఈ మొత్తం వ్యయాలను ఎవరూ ఆపలేరు. ఆ తర్వాత మనకు తాత్కాలిక సంక్షేమ వ్యయం ఉంటుంది. ఈ వ్యయాన్ని కూడా ఒక పరిధిలోకి తేవటం అవసరం. కానీ ప్రతి ఎన్నికలో కొత్త తాత్కాలిక సంక్షేమ పథకాలు, వేగంగా పెరిగే జీతాలు, నిరంతరం పెరుగుతూ భవిష్యత్తుపై విపరీత భారం వేసే పెన్షన్లు, వెరసి యూనియన్ ప్రభుత్వం నుంచి బదిలీ అయ్యే నిధులతో కలిపినా ఖర్చు చాలా రాష్ట్రాల్లో ఆదాయాల్ని మించి పోయింది. జాతీయ స్థాయి ప్రభుత్వంలోనూ అదే పరిస్థితి. జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, రాష్ట్రాలకు చేసే అన్ని రకాల బదిలీలు, సంక్షేమ పథకాలు పోగా 2022%--%23లో (సవరించిన అంచనాలు) రూ.11,10,546కోట్లు, 2023%--%24లో (బడ్జెట్ అంచనాలు) రూ.8,69,855 కోట్లు భారీ రెవెన్యూ లోటు ఉంది. మన ప్రభుత్వాలు నేల విడిచి సాము చేస్తున్నాయి. ఉద్యోగి సర్వీసులో రూపాయి జమ చేయకుండా నిరంతరం భారీగా పెరుగుతుండే పెన్షన్ పథకాల(ఓపీఎస్)తో వచ్చే ప్రమాదాన్ని గుర్తించటం వల్లే 2004 నుంచి కొత్త జాతీయ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఇందులో ఉద్యోగులు, ప్రభుత్వం సర్వీసులో ఉన్నప్పుడే నెలనెలా కొంతమొత్తం తమ వంతు వాటాగా చెల్లిస్తారు. అయితే అంతకు ముందున్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తిస్తుంది కాబట్టి 2035%--%40 వరకు ఓపీఎస్ భారం భారీగా పెరుగుతూనే ఉంటుందిబీ ఆ తర్వాత కూడా మళ్లీ ఓపీఎస్ అమలు చేస్తామనే ప్రభుత్వాలున్న రాష్ట్రాలు 2035 తర్వాత దారుణంగా పతనమవటం ఖాయం.

కాబట్టి, భవిష్యత్తులో చెల్లించే పెన్షన్లు, సంక్షేమ పథకాలు సహా రోజువారీగా ప్రభుత్వం చేసే ఖర్చు మొత్తం ఈవేళ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల నుంచే తప్ప అప్పులు, ఆస్తుల అమ్మకం నుంచి చేయకూడదనేది నిబంధన కావాలి. సంక్షేమ పథకాలకు ఈవేళ్టి ఆదాయం నుంచి ఖర్చు చేస్తూ, అప్పు తెచ్చిన డబ్బు భవిష్యత్తు అవసరాల పెట్టుబడులకు వినియోగిస్తుంటే, అప్పుడు భవిష్యత్తు అభివృద్ధి, రోజువారీ సంక్షేమం మధ్య సమతూకం నెలకొంటుంది.



ఇక రెండో ప్రశ్న: ఏ రకమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రయోజనకరం? ఉత్పాదకతను, సంపాదించే శక్తిని పెంచే ఏ రకమైన సంక్షేమ కార్యక్రమమైనా సరైనదే. నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రోత్సాహకాలు ఇవ్వటం ఇందుకు మంచి ఉదాహరణలు. ఆ తర్వాతి అత్యుత్తమ కార్యక్రమం పేదల ఆదాయాలకు అదనపు తోడ్పాటు ఇవ్వటం. లక్ష్యానికి కచ్చితంగా విరుద్ధ ఫలితాలనిచ్చే సంక్షేమ పథకాలు వ్యక్తులకు తాత్కాలిక లబ్ధి కలిగిస్తాయి గానీ, ఆర్థిక వ్యవస్థకు, ఉత్పాదకతకు దీర్ఘకాలంలో నష్టాన్ని కలిగిస్తాయి. ఫలితంగా, పేదలకు ఉద్దేశించిన లాభం కంటే సమాజం భరించే నష్టం, మూల్యం ఎక్కువగా ఉంటాయి.

ఉదాహరణకు, సంక్షేమం ఏ రకంగా ఉండకూడదో ఆ రకంగా అమలు చేసే రుణమాఫీల కార్యక్రమం. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే రైతులు, సూక్ష్మ తరహా సంస్థలు కేవలం 30%--%40శాతంబీ మిగిలినవాళ్లు అనధికార వ్యాపారుల నుంచి అధిక వడ్డీకి అప్పు తెచ్చుకుంటారు. కాబట్టి, ఏ రకమైన రుణ మాఫీ అయినా 60శాతం రైతులు, చేతివృత్తులవారికి వర్తించదు. నిజాయితీగా సకాలంలో రుణం చెల్లించినవారికి రుణమాఫీ లాభం వర్తించదు. మోసపోయామన్న భావం వారికి కలుగుతుంది. అంతిమంగా అప్పులు ఎగ్గొట్టే సంస్కృతిని మనం సృష్టిస్తున్నాం. చివరికి మొత్తం పరపతి నాశనమై, రైతులు, చేతివృత్తులవారి పరిస్థితి మరింత దిగజారుతుంది. అందువల్లే ప్రజల పన్నుల డబ్బుతో ఎన్ని రుణమాఫీలు చేసినా పేదలు, అట్టడుగు వర్గాలు పేదరికంలో మగ్గుతూ ఉంటారు. రుణమాఫీలకు బదులుగా, సకాలంలో, అవసరమైన మొత్తంలో రుణాల్ని అందుబాటులోకి తేవటం, గడువులోగా చెల్లించినవారికి వడ్డీ రాయితీలు, ఉత్పాదకతను పెంచటానికి సాంకేతికత, మెరుగైన ధర లభించటానికి మంచి మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు ఆదాయాల్ని పెంచుతాయి, ప్రజలను పేదరికం నుంచి బయటపడేస్తాయి.

మీటర్లు లేకుండా రైతులకు ఉచిత విద్యుత్తు, పౌష్టికాహార సమతుల్యత లేకుండా ఉచిత బియ్యం, మొక్కల పోషకాలతో సమతౌల్యం లేకుండా యూరియా సబ్సిడీ పేదరిక నిర్మూలనకు దోహదం చేయవు. మన విధానాలు, సంక్షేమ చర్యలు పేదరికాన్ని అంతం చేసి, ప్రజలందరినీ మధ్యతరగతి పరిధిలోకి తీసుకురావాలి. వారి ఉత్పాదకతను పెంచాలి. వారికి అవకాశాల్ని కల్పించి, మెరుగైన ఆదాయాలు సంపాదించుకునేలా చేయాలి. ఆ పని చేయకుండా మనం చాలా సందర్భాల్లో ప్రజల్ని బిచ్చగాళ్లుగా మారుస్తున్నాం. ఉత్పాదకత, ఆత్మగౌరవం, ఆదాయాలు భవిష్యత్తు ప్రగతికి కీలకాలు.

పదవుల భర్తీపై కాంగ్రెస్ దృష్టి..

రేపు గాంధీభవన్‌లో పీఏసీ సమావేశం

హైదరాబాద్, అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తొలిసారిగా రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం జరగనుంది. రేపు (సోమవారం) గాంధీభవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత నిర్ణయక మండలి అయిన పీఏసీ సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేతో పాటు ఇతర ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తగిన చర్యలు చేపట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అభిప్రాయపడతున్నాయి.

ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ పదవుల భర్తీపై, కార్పోరేషన్ల చైర్మన్ల పదవులు, ఇతర నామినేటెడ్ పోస్టులు, కొత్త డీసీసీల అధ్యక్షుల నియమకాలపైన కూడా చర్చించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. వీటితో పాటు ప్రధానంగా మరో నాలుగైదు నెలల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను కూడా ప్రధాన అంశంగా తీసుకునే అవకాశం ఉంది. అంతే కాకుండా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న సమావేశం అయినందున పార్టీ ముఖ్య నాయకులకు కూడా కీలక బాధ్యతలను అప్పగించేలా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

కాగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో టికెట్ ఆశించిన భంగపడ్డ వారికి మొదటి ప్రయారిటీ కింద వారి వారి అర్హత బట్టి ఏ పదవి కేటాయించాలనే దానిపై నిర్ణయాలు తీసుకోకున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు సరైన విధంగా అమలవుతున్నాయో లేదో తెలుసుకోవడానికి కూడా ప్రభుత్వానికి అనుసంధానంగా చర్యలు తీసుకునేలా చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటి పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే.

అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రెండు గ్యారంటిలను మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద వైద్య ఖర్చులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసిన విషయం తెలిసిందే. మిగతా గ్యారంటిలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల ప్రజలకు ఏ మేరకు లాభం జరుగుతుందో లేదో తెలుసుకునేందుకు, ప్రతి ఒక్కరికి వాటి గురించి తెలిసేలా జిల్లా స్థాయిల్లో నాయకులును ఏర్పాటు చేసేందుకు చర్చించనున్నారని గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి.

ఎన్నికల ముందు ఏ విధంగా పార్టీ పని చేసిందో, అలానే మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేసేలా నాయకుల మధ్య చర్చ జరగనుందని చెబుతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు గాను దాదాపుగా 14 స్థానాలను కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ పీఏసీ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికలపైన కూడా ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

పీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీని ధికారంలోకి తీసుకురావడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజిబిజీగా గడుపుతున్నారు. ఇటు పీసీసీ అధ్యక్షుడిగా, అటు సీఎంగా రెండు బాధ్యతలను ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తీసుకుని ముందుకు సాగుతున్నారు. సీఎంగా అన్ని వ్యవహారాలు చూస్తూనే.. పార్టీ కార్యక్రమాలను సైతం భుజాన వేసుకుని ముందుకు నడిపిస్తున్నారు.

హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ-ల ప్రభావం హైదరాబాద్ నగరంపై కనిపించలేదు. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- కూడా గెలవలేదు. నగరంలోని మెజార్టీ ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గుచూపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో జెండా ఎగురవేయాలని వ్యూహాలను రచిస్తున్న కాంగ్రెస్.. అందుకు తగ్గట్టుగా నిర్ణయాలు ఉంటాయని సమాచారం. పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాలని యోచిస్తున్నారు.

గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గాల్లో.. మూడింటిని చే చిక్కించుకోవాలనే ఆలోచన చేస్తున్నారు. నాంపల్లి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగిన ఫిరోజ్ ఖాన్ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిపై ఓడిపోయారు. అలాగే మాల్కాజ్గిరి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగిన మైనంపల్లి హనుమంతరావు కూడా ఓడిపోయారు. సంగారెడ్డి నుంచి జగ్గారెడ్డి, జగిత్యాల నుంచి జీవన్ రెడ్డి, అయితే వీరు ఎమ్మెల్సీ, ఎంపీ టికెట్లపై ఆశ పెట్టు-కున్నారు. అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్నామని గుర్తు చేస్తున్నారు.

అయ్యప్ప భక్తులకు ఎయిర్ ఇండియా షాక్

శంషాబాద్,డిసెంబర్ 17 (అక్షరం న్యూస్): శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అయ్యప్ప భక్తుల ఆందోళనకు దిగారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్?లో అయ్యప్ప భక్తులు పడిగాపులు కాస్తున్నారు. శబరిమల అయ్యప్ప దర్శనం కోసం వెళ్లనున్న భక్తులు నానా తిప్పలు పడుతున్నారు. అయితే భక్తులు మధ్యాహ్నామే కొచ్చికి బయలుదేరాల్సి ఉండగా. ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపంతో ఇంకా వెళ్లలేదు.

దీంతో మధ్యాహ్నం నుంచి 64 మంది అయ్యప్ప భక్తులు ఎయిర్ పోర్ట్ లోనే పడిగాపులు గాస్తున్నారు. ఇదే విషయమై ఎయిర్ పోర్టు అధికారులను అడిగితే.. ఎలాంటి స్పందన ఇవ్వడం లేదని చెబుతున్నారు. కాగా.. తాము వెళ్లాల్సిన కనెక్టింగ్ ఫ్లైట్లు అన్ని మిస్ అయ్యాయని అయ్యప్ప భక్తులు వాపోతున్నారు. తమ కోసం మరో విమానం ఏర్పాటు చేయకుండా ఎయిరిండియా సిబ్బంది తాశ్చర్యం చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో.. ఎయిరిండియా నిర్వాకం వల్ల తాము నష్టపోయామని భక్తులు ఆందోళన చేస్తున్నారు

రెండు నెలలే సమయం

హైదరాబాద్ లో డ్రగ్స్, గంజా కనిపించకూడదు, వినిపించకూడదు
పోలీస్ కమిషనర్ కొత్తకోట

హైదరాబాద్, అక్షరం న్యూస్ :

రేవ్, వీకెండ్ పార్టీల పేరుతో డ్రగ్స్‌ను వినియోగం, డ్రగ్ పెడ్లర్స్ నెట్‌వర్క్‌పై డేగకన్ను వేయాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. పబ్‌లపై ప్రత్యేకంగా నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని, దీనికి అనుగుణంగా తక్షణ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని కొత్తకోట శ్రీనివాసరెడ్డి సూచించారు. పబ్స్ అన్నీ కూడా.. నిర్దేశిత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమయం మించిపోయిప్పటికీ.. పబ్‌ను తెరచి ఉంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పబ్బుల్లో డ్రగ్స్ కట్టడికి నిరంతరంగా నిఘా పెట్టాలని, దీనికోసం టాస్క్‌ఫోర్స్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన అన్నారు. పబ్సలల్లో యథేచ్ఛగా డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. రెండే రెండు నెలల్లో హైదరాబాద్‌లో పూర్తిగా డ్రగ్స్ లేకుండా చేయాలని, సిటీలో డ్రగ్స్, గంజాయి అనే మాటే వినపడకూడదని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు

ఫిబ్రవరి 21వ తేదీ నుంచి గిరిజన కుంభమేళా ప్రారంభం : సీతక్క

ములుగు: వచ్చే ఏడాది ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభమవుతుందని మంత్రి సీతక్క ప్రకటించారు. ఆదివారం నాడు సీతక్క మేడారంలో పర్యటించారు. ఈ పర్యటనలో మేడారంలో త్వరలో నిర్వహించబోయే జాతరపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడుతూ%"%."జాతర నిర్వహణకు 75కోట్లు ఖర్చు అవుతాయని అధికారులు అంచనా వేశారు. వెంటనే నిధుల విడుదల చేశారు.75కోట్లేనా అని కొంతమంది అడగొచ్చు కానీ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.జాతర సజావుగా జరిగేందుకు ప్రణాళిక చేశాం. పనులు శాశ్వత ప్రాతిపదికన చేస్తాం. శానిటేషన్, ట్రాఫిక్, ఆర్టీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలపై దృష్టి సారించాం.కేంద్రం జాతీయ హోదా ఇవ్వడంతో నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం. కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు ఇస్తుందని ఆశిస్తున్నాం" అని మంత్రి సీతక్క తెలిపారు.

ములుగు గడ్డపై మంత్రిగా సీతక్క తొలి అడుగు :

నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వంలో ములుగు ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా ములుగు నియోజక వర్గానికి వస్తున్న మంత్రి సీతక్క కు ములుగు మండలం లోని గౌస్ పల్లి దగ్గర స్వాగతం పలికెందుకు తరలివచ్చారు. ఈ క్రమంలో మొదటి సారిగా ములుగు గడ్డపై ఎమ్మెల్యే గా వెళ్లి తిరిగి మంత్రిగా సీతక్క అడుగు పెట్టడంతో నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు..ముందుగా ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి జై కాంగ్రెస్ జై సీతక్క అంటు నినాదాలు చేశారు.ఈ క్రమంలో ఆడపడుచులు,కోలాట బృందాలు,డప్పు వాయిద్యాల నడుమ మంత్రి సీతక్క కు స్వాగతం పలికారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల ప్రశాంత్ భారీ గజమాలతో మంత్రి సీతక్క ను సత్కరించారు. అనంతరం సీతక్క ప్రజలకు,నాయకులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

ఇదో అత్యంతఆధునిక నిర్మాణం..

సూరత్‌లో నిర్మించిన డైమండ్ బోర్స్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. డైమండ్ బోర్స్.. ఇదో అత్యంత ఆధునిక నిర్మాణం. 36 ఎకరాల విస్తీర్ణంలో 45 అంతస్తుల్లో దీన్ని నిర్మించారు. ఒకేసారి 67వేల మంది కంఫర్ట్‌బుల్‌గా కార్యకలాపాలు చేసుకునేలా ఈ భవన నిర్మాణం జరిగింది. 4500పైగా వివిధ కార్యాలయాలున్న ఈ భవనంలో 131 హైస్పీడ్ లిఫ్టులు ఉన్నాయ్. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటర్‌కనెక్టెడ్ భవనంగా రికార్డ్ సృష్టించింది.డైమండ్ బోర్స్ సెంటర్‌తో వజ్రాల పరిశ్రమకు మరింత ఊపు వస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. గత 80ఏళ్లుగా ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ భవనంగా ఉన్న అమెరికా పెంటగాన్‌ను.. సూరత్ డైమండ్ బోర్స్ అధిగమించిందన్నారు.వారణాసిలోని కటింగ్ మెమోరియల్ స్కూల్ గ్రౌండ్స్‌లో విక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో మోదీ పాల్గొంటారు. ఈ క్రమంలో ప్రధాని ఆవాస్, పీఎం స్వానిధి, పీఎం ఉజ్వల వంటి వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాని సంభాషించనున్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ దార్శనికతకు అనుగుణంగా ప్రధాన మంత్రి నమో ఘాట్ వద్ద కాశీ తమిళ సంగమం 2023ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కన్యాకుమారి-వారణాసి తమిళ సంగమం రైలును కూడా ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఇక సోమవారం ఉదయం 10:45 గంటలకు ప్రధానమంత్రి స్వర్వేద్ మహామందిర్‌ను సందర్శించనున్నారు. ఆ తర్వాత ఉదయం 11:30 గంటలకు బహిరంగ కార్యక్రమంలో ప్రారంభోత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటలకు ప్రధాని మోదీ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొంటారు. ఆ తర్వాత ఒక పబ్లిక్ ఫంక్షన్‌లో, మధ్యాహ్నం 2:15 గంటలకు రూ.19,150 కోట్లు విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

BLE SHRI NARENDRABHAI MO
SHRI BHUPENDRABHAI PATEL

ప్రజాస్వామ్య స్ఫూర్తి, జవాబుదారీతనం పెంపొందేలా పాలన అందిస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- ఎన్నికల సమయంలో ఇఛ్చిన ప్రతి హామీ అమలు దిశగా చర్యలు
- పెద్దపల్లి జిల్లాకు వఛ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రికి ఘనస్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రజలు



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -17 అక్షరం న్యూస్: ప్రజాస్వామ్య స్ఫూర్తి, జవాబుదారీతనం పెంపొందేలా పాలన అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర మంత్రి మండలిలో చోటు లభించిన తర్వాత మొదటిసారి పెద్దపెల్లి జిల్లాకు ఆదివారం విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు సుల్తానాబాద్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సుల్తానాబాద్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా మంత్రి బయలుదేరారు. పెద్దపల్లిలోని కమాన్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లిమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న మంథని రామగుండం, పెద్దపల్లి, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి మమ్మల్ని భారీ మెజారిటీలతో గెలిపించారని, ఈ ప్రాంత అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని అన్నారు. పెద్దపల్లిలో భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే పెద్దపల్లి అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, గత పది రోజులలో అనేకసార్లు పెద్దపల్లి, సుల్తానాబాద్ కు బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపో మంజూరు చేయాలని కోరారని, తప్పకుండా పెద్దపల్లి అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నిలబెడతామని, ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఉన్న భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు, సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పెంచేలా ప్రజలకు జవాబిదారితనంతో సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునే విధంగా పాలన అందిస్తామని మంత్రి తెలిపారు. లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి 40 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తు భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందని, పెద్దపల్లిలో బైపాస్ రోడ్ ఏర్పాటు, బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఉందని, ప్రభుత్వ పాలసీ ప్రకారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అదేవిధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత మనందరిపై ఉందని, పెద్దపల్లి అభివృద్ధికి మంత్రి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. లిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ఠాకూర్ మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా అపూర్వ విజయం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పూదరికుమార్ , ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 17/అక్షరం న్యూస్: గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం ప్రెస్ క్లబ్ ఆవరణలో రసవత్తరంగా జరిగాయి జనరల్ బాడీ సమావేశం అనంతరం ఎన్నికలు నిర్వహించారు అధ్యక్ష పదవికి గాను ముగ్గురు పూదరి కుమార్ మాధవరావు నాయిని మధునయ్య కోటి పడగా పూదరి కుమార్ మాధవరావు పై 16 ఓట్ల తేడాతో గెలుపొందారు పూదరి కుమార్ కు 63 ఓట్లు రాగా మాధవరావుకు 47 ఓట్లు వచ్చాయి దీంతో పూదరి కుమార్ అధ్యక్షునిగా గెలుపొందారు ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు పోటీ పడగా ముచ్చ కుర్తి కుమార్ పై పందిళ్ళ శ్యామ్ ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు కోశాధికారిగా గడ్డం శ్యామ్ గెలుపొందారు ఆదివారం సాయంత్రం జరిగిన ఓట్ల లెక్కింపులో పూదరి కుమార్ ప్యానెల్ విజయం సాధించింది ఎన్నికల అధికారులు వేల్పుల నారాయణ పాలకుర్తి విజయ్ కుమార్ చంద్రశేఖర్ రెడ్డిలు వ్యవహరించారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగాయి కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అధ్యక్షునిగా ఎన్నికైన పూదరి కుమార్కు కార్యవర్గానికి టి యు డబ్ల్యు జె ఐ జేయు 143 పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు ముచ్చకుర్తి కుమార్ కోశాధికారి సిరిమల్లె మధు సీనియర్ జర్నలిస్టులు తగరపు శంకర్ రాష్ట్ర నాయకులు నాయిని మధునయ్యా తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

నాసిరకమైన మట్టితో వాగులో ఉన్న పూడిక మన్నుతో..

-అయిజ పెద్దవాగు బ్రిడ్జి పనులు

గద్వాల జిల్లా/అయిజ మండలం/డిసెంబర్17/అక్షరం న్యూస్: మండల పరిధిలో నాసిరకమైన మట్టితో (వాగులో ఉన్న పూడిక మన్నుతో) అయిజ పెద్దవాగు బ్రిడ్జి పనులు. అయిజ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ప్రధానమైన పెద్ద వాగు బ్రిడ్జి పనులు నత్త నడకగా సాగుతున్నాయి. ఎందుకంటే దీనిని గమనించండి. బ్రిడ్జ్ కు అటు సైడు ఇటు సైడు ఎర్ర మొరుసు వేయాలి కానీ ఇక్కడ ఉన్న కాంట్రాక్టర్ వాగులో ఉన్న సౌడు మట్టిని వేస్తున్నారు. గతంలో ఇలాంటి నాసిరకమైన మట్టిని వేసినందుకే వరదలు రావడం వలన నాగలదిన్నె బ్రిడ్జి కు సైడుకున్న మట్టి కొట్టుకపోయి బ్రిడ్జి మొత్తం కూలిపోవడం జరిగింది. అలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలి. దానిని దృష్టిలో ఉంచుకొని ఎర్ర మొరం కొట్టించాలని ప్రజలు వాపోతున్నారు. కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులను క్వాలిటీ మెంటన్ చేస్తున్నార లేదా అన్నదానిపై జిల్లా అధికారులు మాత్రం ఎలాంటి విజిట్ చేయడం లేదు. వెంటనే జిల్లా అధికారులు విజిట్ చేసి నాణ్యమైన పనులు చేయించాలని అయిజ ప్రజలు కోరుతున్నారు.



ముక్కోటి మహోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి..

- జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అల , జిల్లా ఎస్పీ డా.వినిత్

భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ డిసెంబర్. 17 /అక్షరం న్యూస్: ముక్కోటి మహోత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదివారం దేవాలయం వద్ద ముక్కోటి మహోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలం విచ్చేయభక్తుల సౌకర్యార్థం టికెట్లు ఆన్లైన్ ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పారు. భక్తులు వచ్చినట్లు ఆన్లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. 22న గోదావరిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, 23న జరుగు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్టార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సెక్టారులో ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా రోడ్లపైకి వచ్చిన దుకాణాలను తొలగించాలని ఆమె సూచించారు. అనంతరం సెక్టారులను పరిశీలించి దేవస్థానం అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్పీ డాక్టర్ వినిత్ మాట్లాడుతూ టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు ఒక గంట ముందుగానే వారికి కేటాయించిన సెక్టారులకు చేరుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ రెండు రోజులు పాటు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని భక్తులు గమనించి అధికారి యాత్రంగానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామనుజాచార్యులు, ఆర్డీఓ మంగీలాల్, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మీ, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

- పరిపాలనలో నిర్లక్ష్యం, అలసత్వం, అవకతవకలకు తావు లేకుండా చూడాలి
- ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అన్ని శాఖలను బలోపేతం చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్17/అక్షరం న్యూస్ : భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఆదివారం ఐటిసి విశ్రాంతి భవనంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు, భద్రాచలం అభివృద్ధికి బిపిఎల్ ద్వారా సిఎస్ఆర్ నిధులు కేటాయింపు, సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు మంజూరు, భూ సేకరణ, పోడు సమస్య, జిల్లాలో శాంతి భద్రతలు పరిస్థితులు, ఆంధ్రలో కలిసిన 5 పంచాయితిలు తిరిగి తెలంగాణలో విలీన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ డాక్టర్ వినీత్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు వాటి పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదికల రూపొందించాలని చెప్పారు. జిల్లాకు సంబంధించి శాంతి భద్రతలు, రెవెన్యూ, గోదావరి, ఇసుక రవాణా, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను ఈ సీజన్ లో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు, పోడు భూములు, భూ సమస్యలు, అన్ని శాఖల పెండింగ్ పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. పరిపాలనలో నిర్లక్ష్యం, అలసత్వం, అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అన్ని శాఖలను బలోపేతం చేయాలని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు గిరిజన ప్రాంతమని, గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్న జిల్లా అని ప్రభుత్వం చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ఐటిసి నుండి సిఎస్ఆర్ నిధులను ప్రతి ఏటా 2.50 కోట్ల రూపాయలను జిల్లా కలెక్టర్ కు అందచేయాలని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి మన రాష్ట్రంలో విలీనం చేయడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిలో ఐదు పంచాయతీలు చాలా కీలకమని చెప్పారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి ఎలాంటి సమస్యలు రావొద్దని చెప్పారు. రామాలయం అభివృద్ధితో భద్రాచలం పట్టణ అభివృద్ధికి పట్టణంలోని రహదారులను, డివైడర్లు ఏర్పాటు తదిరత ఏర్పాట్లు కు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

అధైర్యపడొద్దు అండగా నేనుంటా...

- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా...
- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్...

మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 17/అక్షరం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడొద్దని,అందరికీ అండగా నిలబడతానని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ అన్నారు.ఆదివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఎన్నికలలో గెలిస్తే పొంగిపోయేది లేదని,ఓడితే కృంగిపోయేది లేదని రాజకీయాలలో గెలుపోటములు సహజమని తెలిపారు.ప్రతి ఓటమి ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుందని,ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యనే ఉంటానని స్పష్టం చేశారు.గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాల అండగా నిలబడతానని పేర్కొన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తు గౌరవిస్తామన్నారు.కార్యకర్తలందరూ సమిష్టిగా ఉంటూ ముందుకు నడవాలన్నారు.జరగనున్న స్థానిక ఎన్నికలలో అత్యధికంగా తమ నాయకులను గెలిపించుకుంటానని భరోసనిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేశామంటూ గొప్పలు చెప్పడం కాదని మహాలక్ష్మి పథకంలో ప్రతిమహిళలకు 2500 రూపాయలు ఉన్నదని దానిని కూడా తక్షణమే అమలు చేయాలన్నారు.మానుకోటలోనే ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతానని పేర్కొన్నారు.బిఆర్ఎస్ శ్రేణులు ఎవరి జోలికి పోరని,మా జోలికి వచ్చిన వారిని వదలమని హెచ్చరించారు.ప్రజలకు సంక్షేమ ఫలాలను అందేలా నూతన ప్రభుత్వం పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్,జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణరావు,ఎంపిటిసీల ఫోరం మండల అధ్యక్షులు సట్ల వెంకన్న,నజీర్ అహ్మద్, కమటం శ్రీను,అన్నెపాక వెంకన్న,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

మంత్రి పొన్నంను కలిసిన మండల నాయకులు

- కొత్తకొండ ఆలయ చైర్మన్ పదవి శ్రీనివాస్ రెడ్డికి ఇవ్వాలని వినతి
- మంత్రి సానుకూలంగా స్పందించినట్టు తెలిపిన నేతలు

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 17 (అక్షర న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరన్న ఆలయ ఛైర్మన్ పదవి దక్కించుకునేందుకు పెద్దసంఖ్యలో ఆశావహులు పోటీలో ఉన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రానికి చెందిన మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, సహచర మండల కాంగ్రెస్ నేతలతో కలిసి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసారు. ఈ సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అంశాన్ని చర్చించారు. జనవరి నెలలో ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాల ఉన్నందున ఆలయ కమిటీ త్వరితగతిన నియమించాలని సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్పాటి శ్రీనివాస్ రెడ్డి పేరును నేతలు సూచించగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. నిన్న ఆలయంలో ధనుర్మాస ఆరంభ పూజలతో శాస్త్రోక్తంగా సంక్రాంతి నిలబెట్టారు. జాతర బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న వేళ ఆలయ కమిటీ కోసం భక్తులు, ప్రజలు వేచి చూస్తున్నారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు డబ్బా శంకర్, మాచర్ల సదానందం, మాచర్ల కుమారస్వామి, కుమారస్వామి, తాళ్లపల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వివేక్

- మంత్రి స్పందించి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు ఆదేశాలు

మంచిర్యాలబ్యూరో,డిసెంబరు17, (అక్షరం న్యూస్) : కాళేశ్వరం బ్యాక్ వాటర్ వలన రైతులు పండించిన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆదివారం చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఆ క్రమంలో చూస్తే..తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శఉత్తమ్ కుమార్ రెడ్డిని సెక్రటేరియట్ లో ఆరోజు కలిసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రైతులు పండించే పంట నష్టం పై జరుగుతున్న వివరాలను మంత్రికి వివరించారు.ఆ నేపద్యంలోనే కాళేశ్వరం బ్యాక్ వాటర్ వలన మంచిర్యాల,పెద్దపల్లి,భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్నా ఆ పంట నష్టం దాంతో రైతులు ఎదుర్కొంటున్నా ఆర్థిక నష్టం తదితర సమస్యలను మంత్రికి ఆయన గుర్తు చేశారు.ఆ సందర్భంగా రైతుల సమస్యలనుపరిష్కారం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే వివేక్ వినతి పత్రం సమర్పించారు.కాగా వెంటనే స్పందించిన మంత్రి మాట్లాడుతూ..ఆ కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్17/ అక్షరం న్యూస్ : ఆదివారం ఐటిసి విశ్రాంతి భవనానికి చేరుకున్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ డాక్టర్ వినీత్ పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందన సమర్పించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్, ఎస్పీలతో మంత్రి సమీక్షించారు.

తెలంగాణ ఉద్యమకారుల గుర్తించడం పట్ల హర్షం

జ్యోతి నగర్ డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిపై కేసు ఎత్తివేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించడం ఎన్టిపిసి ఏరియా తెలంగాణ ఉద్యమకారులు ఈదునూరి పర్వతాలు పొన్నం విజయ్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యమకారులకు అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఆదివారం ఉదయం స్థానిక సాయి సేవా సమితి వద్ద ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు సమావేశమై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఉద్యమకారులు అందరికీ కేసులు ఎత్తివేసి సహకరిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ ఈదునూరు శంకర్ ఉల్లాల మల్లేశం వంశీ సత్యం ఎర్రోళ్ల కుమార్ శంకర్ తోట సురేష్ కంది సతీష్ తదితరులు పాల్గొన్నారు

గోదా దేవి రంగనాయక స్వాములకీ ప్రత్యేక పూజలు

జ్యోతి నగర్ జనవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకులకు ప్రత్యేక అలంకరణ జరిపి పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి రమణాచారి వెంకటేశ్వర స్వామికి రంగనాయక స్వామి అవతారంలో అలంకరణ చేసి అదేవిధంగా గోదాదేవికి అలంకరించి పారాయణంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు నేటి నుండి జనవరి 15వ తేదీ వరకు రోజువారీగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

శ్రీ సరస్వతీ విద్యాపీఠంలో ఒక రోజు సదస్సు

రంగారెడ్డి/రాజేంద్రనగర్/గండిపేట్/డిసెంబర్ 17/అక్షరం న్యూస్ : శ్రీ సరస్వతి విద్యాపీఠం శిశుమందిర్ వేదికగా నూతన జాతీయ విద్యావిధానం రాష్ట్రాల అమలు తీరుపై ఆదివారం ఒక రోజు సదస్సును నిర్వహించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీ కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లు జగదీశ్వర్ రావు, తిరుపతి రావు, సత్యనారాయణలతోపాటు రాష్ట్రంలోని దాదాపు 300 వందల మంది మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగములో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, అధికారులను భాగస్వామ్యం చేయడం ఆనందదాయకమన్నారు. జాతీయ విద్యావిధానం ద్వారా భారతదేశ జీవన విలువల ఆధారంగా నూతన సాంకేతిక ప్రగతిని, రాబోవుతరానికి అందించి తన ప్రగతికి తానె బాటలు వేసుకునే విధంగా అవకాశం కల్పించబడిందన్నారు. చక్కటి పౌరులుగా తీర్చిదిద్దబడటానికి జాతీయ విధానము మార్గమును సుగమం చేస్తుందన్నారు. ఇది సమాజము యొక్క శాశ్వత ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు.

అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అగ్రగామిగా నిలుపుతాం

-హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్17/అక్షరం న్యూస్: మండల పరిధిలో అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అగ్రగామిగా నిలుపుతాం హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్. ఎస్ ఏ సంపత్ కుమార్, మరియు జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ హైదరాబాదులోని సీఎం నివాస గృహంలో రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి జోగులాంబ అమ్మవారి జ్ఞాపిక మరియు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. జోగులాంబ అమ్మవారి ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్త యాత్రికుల సౌకర్యార్థం చేపట్టాల్సిన వివిధ పనులను సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ డా సంపత్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుంటామని, దేవాదాయ శాఖ మరియు పర్యాటక శాఖ ,పురాతత్వ శాఖ మరియు ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

శ్రీ సీతారామకమ్మ సేవా సమితి వారి నూతన వసతి గృహాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

- భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో స్వామివారి సేవ కోసం కొత్త ప్రభుత్వంలో మంత్రి పదవి వచ్చింది: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ : లోని రామాలయం రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామకమ్మ సేవా సమితి వారి నూతన వసతి గృహాన్ని మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గతంలో భద్రాద్రిని తన హయాంలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. సీతారామచంద్ర స్వామి వారి దయతో మళ్లీ భద్రాద్రిని అభివృద్ధి చేసే అవకాశం తనకు దక్కిందని అన్నారు. కమ్మ సేవా సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జాతి నలుగురికి చేయూతని ఇచ్చే జాతి అని అన్నారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న నూతన బ్రిడ్జిని మళ్లీ తానే ప్రారంభిస్తాం అని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్టుతో రెండు జిల్లాల ప్రజలకు గోదావరి జలాలతో కాళ్లు కడుగుతానని అన్నారు. ఆ స్వామివారి దయతో తన హయాములోనే భద్రాద్రి అభివృద్ధి చేస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కమ్మ జాతి యొక్క పేరు ప్రతిష్టలు పెంపొందించేలా చేస్తామని జాతి తలదించుకునే పనులు ఎప్పటికి చేయమని అన్నారు. శ్రీ సీతారామ కమ్మ సేవా సమితి వారి నూతన వసతి గృహ ప్రారంభోత్సవంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖులు పాల్గొన్నారు.

భద్రాచలం వద్ద రెండవ వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

- వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలి

- సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్17/ అక్షరం న్యూస్ : భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని చెప్పారు వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో 65 కోట్లు విడుదల కాగా 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు. పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చేయొద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఎన్ హెచ్ ఈ ఈ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

పల్లె మెచ్చిన పంతులు.. ఈ చైతన్య స్వామి..

- ఆయన కనపడగానే ఆనందంతో కేరింతలు కొట్టిన గిరిపుత్రులు.....

- మా పల్లె దేవుడు మా చైతన్య స్వామి అంటున్న కొండరెడ్లు....

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ : భద్రాచలం శ్రీ అహోబిల మఠం లో ప్రధాన అర్చకులుగా ఉంటూ శ్రీ నృసింహ సేవా వాహిని అనే సంస్థను స్థాపించి మన్యం బిడ్డలకు కొండంత అండగా ఉంటూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న ఓ యువ పూజారి డా. కృష్ణ చైతన్య స్వామి. ఆయన అడుగుపెడితే చాలు అని మురిసిపోయే పల్లెలెన్నో నేటికి మనకు తారసపడతాయి. ఎందుకంటే 2022-23 లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని చాలా పల్లెలు ఎన్నోసార్లు వరదల్లో నీట మునిగిపోతే కొండలు గుట్టలు దాటి అర్ధరాత్రిల్లు సైతం అన్నం పెట్టి నేనున్నాను అనే భరోసా ఇచ్చిన పేదోళ్ల పెద్ద కొడుకు ఈ చైతన్య స్వామి. కొన్ని గ్రామాలకు పడవలు ద్వారా ఆహారం నిత్యావసర సరుకులు ఇచ్చి భరోసా ఇచ్చిన పేదోళ్ల భగవంతుడు ఈ చైతన్య స్వామి, ప్రస్తుతం వాళ్ళ స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలుసుకుందామని నాడు సర్వం కోల్పోయిన అనేక పల్లెలను సందర్శిస్తూ వారి బాగోగులు తెలుసుకుంటూ ఆపద లో ఉన్న కొద్దిమంది గిరిజన బిడ్డలకు ఆర్థిక చేయూతనిచ్చి నిజమైన సేవకుడుగా నిలిచారు ఈ చైతన్య స్వామి. అందులో భాగంగానే ఈరోజు చింతూరు మండలం లోని మద్దిగూడెం గిరిజన బిడ్డల బాగోగులు తెలుసుకోవడానికి వెళ్లగా గ్రామస్తులు స్వామిని పట్టుకొని ఆనందం తో కన్నీళ్లు పెట్టుకోవడం మమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేసింది అంటున్నారు కొందరు భక్తులు, మేము ఆపదలో ఉన్నప్పుడు ఈ దట్టమైన అడవిలోకి మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి మాకు అండగా ఉన్న స్వామిజీ ని జీవితాంతం గుర్తుంచుకుంటామని, అలానే ప్రతి రోజు వారి దినచర్య గురించి స్వామిజీ తో సరదాగా ముచ్చటించారు ఆ గిరిపుత్రులు, ఈ సందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ నిజంగా ఇంత మంది గుండెల్లో స్థానం సంపాదించుకోవడం మా పూర్వజన్మ సుకృతమని ఇంట్లో ఉండి సమాజం కోసం మాటల రూపం లో చెప్పే వారు, అవకాశం ఉంటే ఒక్కసారి వాళ్ళ భాదలు దగ్గరుండి చూస్తే తెలుస్తుందని అన్నారు. నిజంగా మన్యం బిడ్డలకు చైతన్య స్వామి లాంటి మంచి మనసున్న మహాత్ముడు దొరకడం చాలా అదృష్టమనే చెప్పవచ్చు. అవకాశం ఉంటే వారు చేస్తున్న సేవలో మనం కూడా పాల్గొందాం. అలానే పల్లెల్లో నిస్వార్ధమైన సేవలు చేస్తున్న చైతన్య స్వామికి పలువురు అభినందనలు తెలిపారు.

ప్యానల్ స్పీకర్‌గా కూనంనేని..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 17 /అక్షరం న్యూస్:/

అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్యానల్ స్పీకర్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సిపిఐ పార్టీకి చెందిన కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ను నియమించారు. శాసనసభకు సాధారణంగా స్పీకర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. అయితే వీరిద్దరు సభలో లేనప్పుడు ఈ ప్యానల్ స్పీకర్లు తాత్కాలికంగా సభను నడిపిస్తుంటారు.

నేడు ఖమ్మం జిల్లాలో జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 17 అక్షరం న్యూస్ :/

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 7.00గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులందరికీ అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 09.00గంటల నుంచి 11.00గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్లో జరిగే పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. తదనంతరం మధ్యాహ్నం 02.00 గంటలు వరకు మంత్రి తన క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి తెలిపారు.

నార్సింగి మార్కెట్ కమిటీ సమావేశం కావడం విడ్డూరంగా ఉంది : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యూఐ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్

మీ పదవులకు రాజీనామా చేయండి : దుడ్డు ప్రణయ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్పొరేషన్ల నామినేటెడ్ పదవులను రద్దు చేసినైనప్పటీకీ నార్సింగి వ్యవసాయ కమిటీ పాలకవర్గం సమావేశం నిర్వహించడం విడ్డూరంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యూఐ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గత కొద్ది నెలల క్రిందే పదవి కాలం పూర్తి అయిన అప్పటికి వారు పదవులు అనుభవించడం విడ్డూరమని అన్నారు, సమావేశంలో పలు తీర్మాణాలు చేసిందని, వారు తీర్మాణాలు ఎలా చెల్లుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని నామినేటెడ్ పోస్టులను రద్దు చేసిన విషయం తెలిసిందేనని కాగా మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో లేనపుడు వారి పదవులు ఎలా చెల్లుతాయని అన్నారు. స్వచ్ఛందంగా వైదొలగాలని, తొలగించే వరకు చూసుకోవద్దని అన్నారు.

నేడు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి

ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.17/అక్షరం న్యూస్‌బీ డిసెంబర్ 18వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో జరగనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. ప్రజలు వారికి సంబంధించిన సమస్యపై లిఖితపూర్వకంగా దరఖాస్తును అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

బన్సీలాల్‌నగర్ డెవలెప్‌మెంట్ నూతన కమిటీ ఎన్నిక

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ : బుద్వేల్ లోని బన్సీలాల్ నగర్ లో బన్సీలాల్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తామని బన్సీలాల్‌నగర్ డెవలప్ మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు పి.మోహన్ అన్నారు. ఆదివారం కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షుడు పి.మోహన్, ఉపాధ్యక్షుడు దేవేందర్ వర్మ, జనరల్ సెక్రటరీ సాయి మల్లిక్, కోశాధికారి రవి కుమార్, జాయింట్ సెక్రటరీ సి.యాదయ్య, భాస్కర్, ఆర్గనైజింగ్ సభ్యులు చంద్ర శేఖర్, అశ్వక్, సతీష్, వికాస్, దినేష్, రాహుల్, సలహాదారులు సి.నాగరాజు, డి రాజు, నాగమ్మ, కృష్ణ కుమార్, మోహన్ కుమార్, శరత్ బాబు, మున్నా భాయ్, లాయితమ్మ, నందు, అశోక్, సంతోష్, ఆదిత్య, జగన్, రవి కుమార్, మంజు, సాయి సంతోష్, మున్నా, మధుకర్ రెడ్డి, నవీన్ తదితరులను ఎన్నుకున్నారు.

కారు గుర్తుకే మన ఓటు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పని చేస్తున్నట్లు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 7 వ డివిజన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ తిరుమల గార్డెన్స్ కాలనీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండబోదని వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు సైతం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ హాస్పిటల్ ఇన్చార్జిగా బత్తుల రాజ్ కుమార్

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు17,(అక్షరం న్యూస్): సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ హాస్పిటల్ ఇన్చార్జిగా బత్తుల రాజ్ కుమార్ ఎంపికయ్యాడు.ఆ క్రమంలో చూస్తే..సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశం మందమర్రిలో ఆదివారం నిర్వహించారు.ఆ సందర్భంగా బత్తుల రాజ్ కుమార్ ను ఆ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ హాస్పిటల్ ఇన్చార్జిగా నూతన బాధ్యతలు అప్పగించారు.ఆ కార్యక్రమంలో కొత్తగూడెం ఏమ్మెల్యే కోనేరు సాంబశివారు,ఏఐటీయూసీ యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,నాయకులు మిర్యాల రంగయ్య,సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా నిరూపించాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల

జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) డిసెంబర్ 17 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నిరూపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కంచనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లోనే సోమాజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సింగపురం ఇందిరా నేతృత్వంలో రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి,ఎంపీ సీట్లు కూడా గెలిచే విదంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇప్పటినుండే సిద్ధం కావాలని అయన కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ప్రజాప్రతినిధులు నాయకులు దళిత బంధు, బీసీ బందు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేర్లు చెప్పి డబ్బులు 30% కమిషన్ వసూలు చేసిన నాయకుల లిస్ట్ తమ వద్ద ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధితుల వద్ద తీసుకున్న డబ్బులను చెల్లించా లని లేని పక్షంలో ఆయా నాయకుల లిస్టు బయట పెట్టి వారి ఇంటి ముందు బాధితులతో కలిసి దీక్షలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, గాదే మహేందర్ రెడ్డి, తోటకూరి రమేష్, కవాటి భాస్కర్ యాదవ్, పెర్నే రవి కురుమ , నీలం యువరాజు , గొల్లూరి పృథ్వీరాజ్, జానీ, పురుషోత్తం, సిదేశ్.రవి, మహేష్, శ్రీను, రాజు, హరీశ్, యేల గౌడ్, ఈశ్వరయ్య,ఎలియా, శ్రీను, కిషన్, బుచ్చయ్య. తదితరులు పాల్గొన్నారు..

రాయగొట్టి చింతల్ దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మదన్ రెడ్డి...

మెదక్ బ్యూరో/హత్నూర /డిసెంబర్,17(అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ కాసాల శివారులో ఉన్న రాయి గోట్టే చింతల్ దర్గా సయ్యద్ హైమద్ సాబ్ దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా దగ్గర కందూర్ కార్యక్రమంలో చేస్తున్న దౌల్తాబాద్ పుట్నాల షకీల్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఘనంగా శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ వావిలాల నర్సింలు మండల యువత అధ్యక్షులు కిషోర్ సీనియర్ నాయకులు ఎండి హబీబ్ బాబా ఎండి గౌస్ ఎండి అజీస్ రాహుఫ్ అలీ ఆబేద్ అలీ సాజిత్ అజ్జు అత్తర్ అన్వర్ వెంకట్ గౌడ్ శేఖర్ గౌడ్ జగదీష్ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు...

మెదక్ బ్యూరో/పెద్శంకరంపేట్ /డిశంబర్16(అక్షరం న్యూస్):

పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మెన్, మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి విగ్రాం శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంకరం పెట లోని అయన స్వగృహంలో జరిగాయి.. ఈ వేడుకల్లో భాగంగా శ్రీనివాస్ గౌడ్ గారి చిన్న నాటి స్నేహితులు హజరు అయ్యిని శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...

రుద్రంపూర్ లో 20 న జిల్లా సబ్ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ ....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)



BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

CIRCULAR

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో ఈ నెల 20 వ తేది న ప్రొఫసర్ జయశంకర్ గ్రౌండ్స్ ,రుద్రంపూర్ , చుంచుపల్లి మండలం నందు జిల్లా సబ్ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ పోటిలు 8 ,10 ,12 ,14 మరియు 16 సంవస్త్రలా లొపు బాల ,బాలికలకు 50%వీ ,60వీ ,100వీ ,300వీ% ,600 మీటర్ల పరుగు పందెం ,షాట్ పుట్ ,జవెలిన్ త్రో ,లాంగ్ జంపు ,హై జంపు అంశాల లో పోటిలు నిర్వహించి ,విజేతలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరిస్తామని ,ప్రతిభ చుపినవారిని జనవరి నెల లో ఖమ్మం లో జరుగ బోవు రాష్ట్ర పోటీలకు అలాగే గుజరాత్ రాష్టం లో జరుగ బోవు జాతియ అంతర్ జిల్లా ల అథ్లెటిక్ మీట్ కు పంపుతామని తెలిపారు .కావున జిల్లా లొని క్రిడాకారులు ఈ నెల 20 వ తేది ఉదయం 8 గంటల కు జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ కు రిపోర్టు చేయలని వివరాలకు 8328616737 కు సంప్రదించాలని తెలిపారు.

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన ముథోల్ మున్నూరుకాపులు...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17(అక్షరంన్యూస్)

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నిర్మల్ జిల్లా ముథోల్ ప్రాంత మున్నూరుకాపు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు. మున్నూరుకాపు సంఘం ముథోల్ తాలుకా అధ్యక్షులు రోల్ల రమేష్ నాయకత్వంలో సంఘం ప్రముఖులు ఆదివారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో ఎంపీ రవిచంద్రను కలిశారు.ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజును కండువాతో సత్కరించి బాసర జ్ఞాన సరస్వతి అమ్మ వారి ప్రసాదాన్ని అందజేశారు.ఎంపీ రవిచంద్రను కలిసిన ప్రముఖులలో గాలి రవి,పిప్పెర కృష్ణ,ఆష్టం నరేష్, వివేకానంద,మంద లింగన్న,జీ.పోశెట్టి,చొండి రాజేశ్వర్,గోంద్ర సాగర్,సదానంద్, చిమ్మన్ పోశెట్టి,కోర్వ గంగాధర్ తదితరులు ఉన్నారు.

నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

సోమవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 07.00గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 09.00గంటల నుంచి 11.00గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్లో జరిగే పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. తదనంతరం మధ్యాహ్నం 02.00 గంటలు వరకు మంత్రి తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రతేక్య పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు

- **ప్రజలు ఇచ్చిన ఈ గొప్ప తీర్పును గౌరవిస్తాం.**
- **నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా.**
- **కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.**
- **నాయకులు, కార్యకర్తలు ఎవరూ కంటికి రెప్పలా కాపాడుకుంటా.**
- **అన్నివేళలా అందుబాటులో ఉంటూ, అండగా ఉంటా.**
- **నా గెలుపు కోసం, పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నా యొక్క కృతజ్ఞతలు.**
- **ప్రేమతో ఓటేసి నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికీ నా యొక్క కృతజ్ఞతలు.**

వరంగల్ జిల్లా/ వర్ధన్నపేట నియోజకవర్గం / అక్షరం న్యూస్: వర్ధన్నపేట నియోజకవర్గం లోని హాసన్ పర్తి మండల పరిధిలోని ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ బైక్ ర్యాలీతో హాసన్ పర్తి, సీతంపేట, గంటురుపల్లే, పెంబర్తి, సీతనాగరం, గ్రామాల్లో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంతి ఐపిఎస్ అధికారి కే. ఆర్. నాగరాజు అనంతరం మాట్లాడుతూ.. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిర్విరామంగా పార్టీ కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గెలిపించిన గ్రామల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసినాడు. ఒక సాధారణ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తనకు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇవ్వగా ఓట్లు వేసి నన్ను ఎమ్మెల్యే గా ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు కే. ఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపాడు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పాటుపడిన కార్యకర్తలకు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపాడు. కార్యకర్తలు, నాయకులకు అందరికీ 24%శ%7 నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి గడపకు అందజేసేందుకు కృషి చేస్తానని వారు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల స్థాయి నాయకులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు,యువకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఇటికాల రామకృష్ణ...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం : అఖిల భారత విద్యార్థి సమైక్య

ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకల రామకృష్ణ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఈ నెల 16,17 తేదీలలో ముంబై లోని బూపేష్ గుప్తా భవన్ లో జరిగిన అఖిలభారతి విద్యార్థి సమైక్య(ఏఐఎస్ఎఫ్)జాతీయ సమావేశాల్లో జాతీయ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడానికి నాకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి మరియు సిపిఐ ఖమ్మం జిల్లా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం దిశగా మరిన్ని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించినట్లు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ జనరల్ యూనివర్సిటీ మరియు ఐఐటి ఐఐఎం ని నెలకొల్పాలని ఖమ్మం జిల్లాలో నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం అలు పెరిగిన పోరాటాలను నిర్వహించ నున్నట్లు, మిలిటెంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ఏఐఎస్ఎఫ్ ను బలియమైన శక్తి గా నిలిపెందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

శాసనమండలి బరిలో సిపిఐ నేత మహ్మాద్ మౌలానా...?

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 17 అక్షరం న్యూస్ :/

నాలుగు దశాబ్దాల కు పైగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన వ్యక్తిగా మహమ్మద్ మౌలానా కు నిబద్ధత కలిగిన నేతగా ఉమ్మడి తెలుగు రెండు రాష్ట్ర లలో పేరుంది. ఈ సారి జరగబోయే శాసనమండలి ఎన్నికల్లో తప్పనిసరిగా మౌలానా కి టికెట్ ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తూ ప్రజా మన్ననలు పొందారు. ఇప్పటికే మౌలానా రాష్ట్ర స్థాయిలో పార్టీ కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఐ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మరోవైపు పాలేరునియోజకవర్గంలో కూడా సిపిఐ కు వెన్ను ముక్క గా పని చేస్తూ పార్టీ ఉనికి కోసం కృషి చేశారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు క్రియాశీలకంగా ప్రతి కార్యక్రమాన్ని తీసుకుని స్వంత ఖర్చులతో దగ్గరుండి చేపట్టిన నేతగా మంచి పేరుంది మౌలానా కు. అధిష్టానం గుర్తించి సిపిఐ కాంగ్రెస్ పొత్తు లో భాగంగా రానున్న శాసనమండలి స్థానాని మౌలానా కు ఖచ్చితంగా ఇవ్వాలని ఆయన అనుచరులు పట్టు పడుతున్నారు. గతంలో పార్టీ కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన వ్యక్తిగా మహమ్మద్ మౌలానా కు పేరుంది. గతంలోనే శాసనసభ్యులుగా అవకాశం కల్పించాలని కోరినా ఆ అవకాశం చేజారి పోయింది. ఈ దఫా నైనా మౌలానా కు శాసనమండలి స్థానానికి గుర్తింపు నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

పాలేరు నియోజకవర్గంలో పార్టీ కీ వ్యతిరేక శక్తులతో ఎంతో కాలంగా పోరాడుతూ పార్టీని బలోపేతం చేయడం లో పట్టు వదలని విక్రమార్కుడు లా నిబద్ధతతో పని చేస్తూ ప్రజాభిమానాన్ని పొందుతున్నారు.

పాలేరు నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి గా పేరుంది. ఖచ్చితంగా శాసనమండలి కి మౌలానా అర్హత ఉన్న వ్యక్తి గా పార్టీ గుర్తించి అవకాశం కల్పించాలని సిపిఐ శ్రేణులు కోరుతున్నారు.

కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- **ఆత్యాద్మితకతో భక్తిభావన ఘనంగా ఆసీఫ్‌నగర్‌లోని సూరజ్ గార్డెన్‌లో అయ్యప్ప స్వామి మహాపడి పూజ**
- **ఆకట్టుకున్న ప్రణవి, నిత్యశ్రీ , నృత్య ప్రదర్శన.**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ : అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వివి సుప్పామణి వడియార్ గురుస్వామి అన్నారు. ఆదివారం అసిఫ్ నగర్ సూరజ్ గార్డెన్ లో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆత్యాధ్మిక చింతనతో భక్తి భావన కలుగుతుందని అయ్యప్ప స్వాములు వెల్లడించారు. అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఘనంగా జరిగింది. అసీఫ్‌నగర్‌లోని సూరజ్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు పూజా విధానం నిర్వహించి అయ్యప్పస్వామికి పూలు, పండ్లు, నైవేధ్యంతో పాటు మహా మంగళహారతి ఇచ్చారు. ఉదయం శ్రీ మహ గణపతి హెూమము, శ్రీ అయ్యప్ప స్వామి ప్రతిష్ట పూజ, శ్రీ అయ్యప్ప స్వామి లక్షార్చన, దీపారాధన, ఒంటి గంటకు అన్నప్రసాదం, సాయంత్రం శ్రీ లలిత సహస్రనామ కుంకుమార్చన, రాత్రి పానక పూజ, భజన ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్ప మహాపడి పూజ పెద్ద ఎత్తున నిర్వహించడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చేసిన స్వాములు, భక్తులతో సందడి ఏర్పడింది.

మంత్రముగ్ధులను చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన...

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమాజం వారు నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో ప్రణవి, నిత్యశ్రీ, విశాలాక్షి, అయ్యప్ప స్వామి చరిత్ర మీద నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో చిన్నారులు ఎంతో నైపుణ్యంతో నృత్యాన్ని చేస్తుండడంతో అక్కడ ఉన్న వారు చిన్నారుల నృత్యానికి మంత్రముగ్ధులయ్యారు.

ఇల్లందు ఏరియాకు పూర్వ వైభవం తెస్తాం

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో ఐ.ఎన్.టియుసి కేంద్ర, రాష్ట నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ఇల్లందు/ డిసెంబర్.17/ అక్షరం న్యూస్: ఇల్లందు ఏరియాకు పూర్వ వైభవం తీసుకోని రావడమే కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐ.ఎన్.టియుసి లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఏరియా వర్క్ షాప్ లో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పిట్ సమావేశంలో పలువురు ఐ.ఎన్.టియుసి కేంద్ర, రాష్ట నాయకులు పాల్గొని ప్రసంగిచారు. గతంలో టిబిజికెఎస్ ఇతర సంఘాలు చేసిన వైఫల్యాలు గుర్తు చేశారు. అనంతరం పలువురు ఉద్యోగులు యూనియన్ లో చేరారు. ఈ సమావేశంలో నాయకులు శంకర్ నాయక్, త్యాగరాజన్, ఇల్లందు నేతలు జగన్నాథం, కోటిరెడ్డి, మహిబూబ్, గోచికొండ సత్యనారాయన, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

INTUC
జిందాబాద్
Samsung Quad Camera
SREEDAR 7772

సలార్ తొలి టిక్కెట్ కొన్న జక్కన్న

WORLDWIDE RELEASE
DEC 22
SALAAR
2D TELUGU
FRI, 22 DEC, 2023
07:00 AM
SEAT NO - A1
SANDHYA 70MM
RTC 'X' ROADS
NIZAM RELEASING THROUGH MYTHRI
SALAAR

హైదరాబాద్,డిసెంబర్17((అక్షరం న్యూస్)

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం సలార్ పార్ట్ 1 కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 22న విడుదల కానుంది. మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఎప్పుడెప్పుడా అని ఈ సినిమాని చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక శుక్రవారం కర్ణాటకలో 'సలార్' అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా తొలి టిక్కెట్‌ను టాలీవుడ్ స్టార్ దర్శకుడు రాజమౌళి కొనుగోలు చేశాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య 70ఎంఎం థియేటర్‌లో భారీ ధరకు ఫస్ట్ టికెట్ ను బుక్ చేసుకున్నారు జక్కన్న. ఇక ఈ టికెట్ ధర చూసుకుంటే.. అక్షరాలా 10,116 రూపాయలు అని సమాచారం. ఇక రాజమౌళి ఫస్ట్ టికెట్‌ను ఇంత ధరకు కొనడంతో.. ఈ మూవీపై అంచనాలు మరింతగా పెరిగాయి. కాగా ఈ సినిమా.. నైజాం హక్కులను మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకున్నారు.

త్వరలోనే ఓటిటిలోకి మంగళవారం

హైదరాబాద్,డిసెంబర్17((అక్షరం న్యూస్)

టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాజ్‌పూత్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మంగళవారం. ఆర్ ఎక్స్ 100 ఫేమ్ అజయ్ భూపతి ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ సంయుక్తంగా దీనిని నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్ళై, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మిస్టీరియస్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా నవంబర్ 17న విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా డైరెక్షన్ పరంగా అజయ్ భూపతికి మంచి మార్కులు పడ్డాయి. ఇక థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ సినిమా ఓటీటీ హక్కులను దక్కించుకున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌పై డిస్నీ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే ఈ సినిమా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 26న మంగళవారం రోజునే స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా కథలోకి వెళితే.. ఒక ఊర్లో ప్రతి మంగళవారం అక్రమసంబంధం కలిగివున్న జంట భయంకరంగా హత్యకు గురవుతుంటారు. వారి బండారాన్ని ఓ అగంతకుడు ఊళ్లో ఏదో ఒక గోడమీద రాసి ఆ జంటను చంపుతుంటాడు. ఆ మిస్టరీని ఛేదించటానికి లేడీ ఎస్‌ఐ రంగంలోకి దిగుతుంది. కానీ ఊరు సహకరించదు. అసలు ఈ హత్యలు ఎవరు చేస్తున్నారో తెలుసుకోటానికి ఊరఊ÷ఎరూ నడుంబిగించి రాత్రుళ్లు వెతకడం మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆ ఊరుకి సంబంధించిన ఓ కుర్రాడు గోడమీద రాస్తూ ఊరిజనానికి దొరికిపోతాడు. వాడ్ని తన్నీ స్టేషన్‌కి అప్పజెబుతారు. అయితే, మరణించిన శవాల పోస్ట్‌మార్టం రిపోర్ట్ ప్రకారం చంపింది ఆ దొరికిన కుర్రాడు కాదు. దాంతో అతడ్ని పోలీసులు వదిలేస్తారు. ఇంతకీ ఆ హత్యలకు కారణం ఏంటి..ఎవరు చంపుతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలినకథ.




TRAILER
WORLDWIDE IN THEATRES NOVEMBER 17TH
మంగళవారం

గుంటూరు కారం సినిమా పాట రగడ

రామజోగయ్యను ఆడుకున్న నెటిజన్లు

హైదరాబాద్,డిసెంబర్17((అక్షరం న్యూస్)

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న సినిమా 'గుంటూరు కారం' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.సంక్రాంతి బరిలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం మేకర్స్ ప్రమోషన్స్‌ని కూడా మొదలెట్టారు. ఊహించని విధంగా షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా.. సంక్రాంతికి రావడం పక్కా అనేలా సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి విడుదలైన సెకండ్ సింగిల్ మాత్రం.. భారీగా ట్రోలింగ్‌కు గురవుతోంది. 'గుంటూరు కారం'కు సంబంధించి మొదట విడుదలైన 'థమ్ మసాలా' సాంగ్ అందరినీ అలరించింది. అదే ఊపులో సెకండ్ సింగిల్‌కు సంబంధించి విడుదలకు ముందు చేసిన హడావుడి.. సాంగ్‌పై భారీగా అంచనాలను పెంచేసింది. తీరా.. సాంగ్ విడుదలైన తర్వాత ఫ్యాన్స్ అంతా నిరాశకు లోనవుతున్నారు. అందుకు కారణం.. విడుదలకు ముందు చేసిన హడావుడంత గొప్పగా లేకపోవడమే. థమన్ మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం.. ఏదీ ఫ్యాన్స్‌కు నచ్చలేదు. అంతే సోషల్ మీడియా వేదికగా.. థమన్‌ని, రామ్‌జోని ఫ్యాన్స్ ట్రోలింగ్ మొదలెట్టారు. ఈ ట్రోలింగ్‌పై అసహనం వ్యక్తం చేసిన రామజోగయ్య శాస్త్రిని మరింతగా ఫ్యాన్స్ టార్గెట్ చేయడంతో చేసేది లేక.. ట్విట్టర్‌కు రామజోగయ్య బై బై చెప్పేశారు. వాస్తవానికి 'ఓ మై బేబీ' అంటూ మహేష్ బాబు, శ్రీలీల మధ్య వచ్చిన ఈ పాటలో.. సూపర్ స్టార్ గత సినిమాలకు లింక్ అయ్యేలా రామజోగయ్య సాహిత్యాన్ని అల్లారు. కానీ ట్యూన్ క్యాచీగా లేకపోవడంతో.. లిరిక్స్ కూడా పెద్దగా శ్రోతలకు ఎక్కలేదు. . అసలు ఇది పాటేనా ఏం ఊహించుకుని రాస్తున్నారు.. ఆ ఇంగ్లీష్ పదాలేంటి? హీరో ఎవరని అనుకుంటున్నారు ఇంత చెత్త పాట ఇంత వరకు వినలేదు అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా భగ్గుమన్నారు. ఫ్యాన్స్ చేస్తున్న ట్రోలింగ్‌పై స్పందించిన రామజోగయ్య శాస్త్రి.. ప్రతివాడూ మాట్లాడే వాడే... రాయి విసిరే వాడే. అభిప్రాయం చెప్పేదానికి ఒక పద్ధతి ఉంటుంది. పాట నిడివి తప్ప నిన్నటి పాటకు ఏం తక్కువైందని.. మీకన్నా ఎక్కువ ప్రేమే మాక్కూడా.. అదే లేకపోతే, ప్రేమించకపోతే మా పని మేం గొప్పగా చెయ్యలేం... తెలుసుకుని ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడండి అంటూ ఫ్యాన్స్‌కి వార్నింగ్ ఇచ్చినట్లుగా ట్విట్టర్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రామజోగయ్య శాస్త్రిపై నెటిజన్లు ఒక రకంగా యుద్ధమే మొదలెట్టారు. ఈ యుద్ధాన్ని తట్టుకోవడం రామ్‌జో వల్ల కాలేదు. అందుకే 'మీకో దండంరా నాయనా' అనేలా ట్విట్టర్ అకౌంట్ మూసేసి.. ముగింపు పలికారు.

HAARIKA & HASSINE CREATIONS
OFFICIAL TRAILER
గుంటూరు కారం

శృతి లుక్స్ విడుదల

హైదరాబాద్,డిసెంబర్17((అక్షరం న్యూస్)

టాలీవుడ్ యాక్టర్ అడివి శేష్ గూడాఛారి-2 సినిమాతో పాటు చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఓ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా షనియల్ డియో అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కానుండగా.. శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో శృతి హాసన్ ఉండగా.. ఆమె కోపంగా ఉండడానికి అతడి ఫైర్ కారణం'. అని పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చారు. ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుంది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

సలార్‌లో కదిలించే ఏమోషన్స్ూ ఉంటాయి

హీరో ప్రభాస్ వెల్లడి

HOMBALE FILMS
DEC 22
TRAILER OUT NOW

హైదరాబాద్,డిసెంబర్17 ((అక్షరం న్యూస్)

సలార్' చిత్రంలో యాక్షన్‌తో పాటు హృదయాన్ని కదిలించే ఎమోషన్స్ ఉంటాయి. ఈ తరహా పాత్ర నేను ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్‌లో ఇదొక విభిన్నమైన చిత్రం' అన్నారు అగ్ర హీరో ప్రభాస్. ఆయన కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిల్మ్స్ సంస్థ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం 'సలార్' ఈ నెల 22న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ప్రభాస్ సినిమా తాలూకు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. 'సలార్' ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. పాత్రల మధ్య చక్కటి భావోద్వేగాలు ఉంటాయి. నన్ను ఇప్పటివరకు చూడనటువంటి పాత్రలో చూస్తారు. ప్రశాంత్‌నీల్‌తో సినిమా అనుకున్నప్పుడు.. నా మైండ్‌లో ఉన్న ఆలోచనలను అతని ముందుంచాను. అందరికి రీచ్ అయ్యేలా సినిమా ఉండాలని చర్చించాం. నా ఐడియాస్‌లో కొన్ని ప్రశాంత్‌కు నచ్చాయి. ఇద్దరం కలిసి వర్క్‌షాప్స్ చేశాం. ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా సరదాగా షూటింగ్ జరిగింది. షూటింగ్ ఆరంభమైన నెలరోజుల్లోనే మేమిద్దరం మంచి స్నేహితుల మయ్యాం. దర్శకుడు ప్రశాంత్‌నీల్ హీరోలను గొప్పగా చూపించాలని తపిస్తాడు. ఈ సినిమాలో నా పాత్రను కూడా పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దాడు. ఈ పాత్ర కోసం నేను ప్రత్యేకంగా కష్టపడలేదు. క్యారెక్టర్ డిమాండ్ మేరకు కాస్త కండలు పెంచాలని దర్శకుడు చెప్పారు. ఆయన కోరుకున్నట్లుగా ఫిట్‌గా తయారయ్యాను. ఈ సినిమాలో రెండు పాత్రల మధ్య చక్కటి సోదర భావం కనిపిస్తుంది. సినిమా వ్యవధి 2 గంటల 55 నిమిషాలు ఉంటుంది. యాక్షన్ ఘట్టాలు అభిమానులకు కొత్త అనుభూతిని అందిస్తాయని చెబుతున్నారు.

బబుల్‌గమ్ ట్రైలర్ లాంఛ్

హైదరాబాద్,డిసెంబర్17 ((అక్షరం న్యూస్)

పాపులర్ యాంకర్ సుమ కనకాల కుమారుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం బబుల్‌గమ్ . రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన బబుల్‌గమ్ ఫ్రీ లుక్ పోస్టర్, సాంగ్స్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం బబుల్‌గమ్ ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. నా డెస్టినీలో ఏం రాసిపెట్టిందో నాకు తెల్వదు. కానీ నచ్చినట్టు మార్చుకుంటా.. కావాల్సింది లాక్కొని తెచ్చుకుంటా.. అంటూ హీరో చెప్పే డైలాగ్స్ షురూ అయింది ట్రైలర్. ఎవడు పడితే వాడు చేతులేశాడనుకో.. చేతులు నరికేస్తానంటున్నాడు .రోషన్. హీరోహీరోయిన్ల డిఫరెంట్ లవ్ ట్రాక్‌తో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ప్రేమ బబుల్ గమ్ లాంటిది.. మొదట్ల తీయగుంటది.. తర్వాత అంటుకుంటది.. షూస్ కింద, థియేటర్లల్ల సీట్ల కింద అంత ఈజీ కాదురరేయ్ పండవెట్టేస్తది.. అంటూ సాగే డైలాగ్స్‌తో సాగుతున్న బబుల్ గమ్ టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. బబుల్‌గమ్‌లో ఫ్రీ లుక్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు సూపర్ రొమాంటిక్ మూడ్‌లో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తుండగా.. సురేశ్ రగుతు సినిమాటోగ్రాఫర్. క్షణం, కృష్ణ అండ్ హిజ్ లీల సినిమాల తర్వాత రవికాంత్ పేరెపు దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు బాగానే ఉన్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 29న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ-మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

SATHUPALLY

దారా మహాలక్ష్మికి వైరా లైన్స్ క్లబ్ ప్రతినిధులు ఘన నివాళి..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 17(అక్షరంన్యూస్)

మారుతున్న కాలానుగుణంగా మన మరణానంతరం నేత్రాలతో పాటుగా అవయవాలను దానం చేయడం వలన వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా వైద్యరంగ అభివృద్ధికి తోడ్పడుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, జిఎంటి కోఆర్డినేటర్ యు. శ్యాంబాబు లు అన్నారు. లయన్స్ క్లబ్ గాట్ అంబాసిడర్ దారా కృష్ణారావు సత్తుపల్లి వాస్తవ్యులు వారి మాతృమూర్తి మహాలక్ష్మి(84) మరణించగా ఆదివారం మమత హాస్పిటల్కు వారి యొక్క అవయవాన్ని దానం చేయడం కొరకు వెళుతున్న సందర్భంలో స్థానిక మున్సిపాలిటీ సమీపమున వారి యొక్క మృతదేహానికి లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అవయవ దానాన్ని చేసే విధంగా ప్రోత్సహించాలని వారు అన్నారు. గతంలో

ఆమె జీవించి ఉన్నప్పుడు ఎంతోమందికి అవయవ దానం గురించి అవగాహన కల్పించి వారి అవయవాలను వివిధ మెడికల్ కాలేజీలకు దానం చేయడం తో పాటుగా నేడు స్వయంగా వారి కుమారులు ఆ కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామం అని ఆయన తెల్పిరు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, జిఎంటి కోఆర్డినేటర్ యు..శ్యాం బాబు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, పి. డి. జి దారా కృష్ణారావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి అధ్యక్షులు కృష్ణయ్య డి.సి జగన్మోహన్రావు, పమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాస్ అంటే ఇష్టం లేని వారెవరు

సలరా÷- ప్రతినాయకుడు పృథ్వీరాజ్ సుకుమారన్

EBELLING WORLDWIDE
EPT 28TH
2023
PRABHAS IN AND AS
SALAAR
Y KIRAGANDUR
PRASHANTH NEEL

హైదరాబాద్,డిసెంబర్17((అక్షరం న్యూస్)

'ప్రభాస్‌ని ఎవరైనా ఇష్టపడతారు. నాకు చాలా తక్కువ మంది స్నేహితులు ఉన్నారు. నేనూ తరచూ మాట్లాడే వ్యక్తుల్లో ప్రభాస్ ఒకరు. సెట్‌లో అందరినీ జాగ్రత్తగా చూసుకుంటాడు. అందరి కోసం భోజనం తెప్పిస్తాడు. తన చుట్టూ ఉండేవాళ్లు ఆనందంగా ఉండేలా చూస్తాడు. అభిమానులు ఆయన్ను డార్లింగ్ అని ఎందుకంటారో అప్పుడే అర్థమైందని పృథ్వీరాజ్ సుకుమారన్ అన్నారు. ప్రభాస్ హీరోగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్'ఈ నెల 22న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సలార్'లో ప్రభాస్ దేవా పాత్రలో పవర్‌ఫుల్‌గా కనిపించనున్నాడు. నేను వరదరాజ మన్నార్‌గా కనిపిస్తా. నా కెరీర్‌లో ఇంత గొప్పపాత్ర చూడలేదు. ఈ తరహా కథలో నటించాలని చాలాకాలంగా ఎదురుచూస్తున్నా. 'సలార్'తో నా కల నెరవేరింది. ఇప్పటి వరకు టీజర్, ట్రైలర్‌లో చూసింది చాలా తక్కువ. ఇందులో యాక్షన్ మాత్రమే కాదు.. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉన్న కథ ఇది. థియేటర్‌కు వచ్చిన వారంతా మంచి సినిమా చూశామన్న ఫీలింగ్‌తో బయటకు వస్తారు. ఈ చిత్రంలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా హిట్ అవుతుందని పూర్తి నమ్మకంగా ఉంది 'సలార్' రెండో భాగం లీడ్ కూడా అద్భుతంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం చిత్ర బృందం ప్రచారం ముమ్మరంగా చేస్తోంది. అభిమానులు వినూత్న రీతిలో సినిమాపై అభిమానం చాటుతున్నారు. కెనడాలోని ప్రభాస్ అభిమానలు ఆరు హెలికాప్టర్లతో ప్రభాస్‌కు ఎయిర్ సెల్యూట్ చేశారు. 'సలార్' లుక్‌కు సంబంధించిన భారీ పోస్టర్‌ను ఏర్పాటు చేసి దాని పైన ఒకేసారి ఆరు హెలికాప్టర్లు గాల్లో ఎగురుతూ సెల్యూట్ చేసేలా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోను హోంబలే సంస్థ ట్వీట్ చేయగా వైరల్ అవుతోంది. ఈ చిత్రం మొదటి టికెట్‌ను దర్శకుడు రాజమౌళి కొనుగోలు చేశారు.

26 తరవాత గేమ్‌ఛేంజర్ తదుపరి షెడ్యూల్

హైదరాబాద్,డిసెంబర్17((అక్షరం న్యూస్)

గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ తేజ్, అగ్ర దర్శకుడు శంకర్ కాంబినేషన్లో వస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' . దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కియారా అద్వాణీ కథానాయిక. ఈ సినిమాపై బజ్ పీక్స్‌లో ఉంది. అయితే సరైన అప్‌డేట్ రావడం లేదు, శంకర్ 'భారతీయుడు-2 సినిమాతో బిజీగా ఉన్నారు. దాంతో ఈ చిత్రం షూటింగ్ వాయిదా పడుతోంది. ఇటీవల మైసూర్ షెడ్యూల్ జరిగింది. ఈ షెడ్యూల్ పూర్తి కావడంతో టీమ్ బ్రేక్‌లో ఉన్నారు. తదుపరి షెడ్యూల్ కోసం టీమ్ రెడీ అవుతోంది కానీ ఎప్పుడనే అప్‌డేట్ లేదు. తాజాగా వైరల్ అవుతున్న వార్తల ప్రకారం డిసెంబర్ 26న గేమ్ ఛేంజర్ నెక్ట్స్ షెడ్యూల్ చేయడానికి శంకర్, చరణ్ రెడీ అయ్యారని తెలుస్తోంది. ముందు కొత్త సంవత్సరం రాబోతుంది కాబట్టి ఈ షెడ్యూల్ చిన్నగానే ఎ÷-లాన్ చేశారట. డిసెంబర్ 26 నుంచి 30 వరకు మాత్రమే ఈ షార్ట్ షెడ్యూల్ జరగనుందని సమాచారం. జనవరి నుంచి బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ కంప్లీట్ చేస్తే గేమ్ ఛేంజర్ సినిమా 2024 ఫిబ్రవరిలో చిత్రీకరణ పూర్తయ్యే అవకాశం ఉంది. ఇదే ఎ÷-లాన్ వర్కవుట్ అయితే సమ్మర్‌లో ఈ చిత్రం విడుదలకు రెడీ అయ్యే అవకాశం ఉంది. దీనిపై చిత్ర బృందం ఏదైనా అప్‌డేట్ ఇస్తే బావుంటుందని మెగా అభిమానులు కోరుకుంటన్నారు. ఈ చిత్రం తర్వాత రామ్‌చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఓయ చిత్రం చేయనున్నారు.

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులు

- **జిల్లా సరిహద్దు నుంచి వేములవాడ వరకు అంబరాన్ని అంటేలా స్వాగత ఏర్పాట్లు.**
- **జిల్లెల నుంచి వేములవాడ రాజన్న ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీలు, గజ మాలలతో ఘన సత్కారాలతో స్వాగతాలు.**
- **ర్యాలీ అనంతరం వేములవాడ రాజన్న ను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 17 (అక్షరం న్యూస్):



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా తన సొంత నియోజకవర్గం వస్తున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల క్రాసింగ్ వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మండల నాయకులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్చం అందించి ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఉన్నటువంటి ప్రాంత ఎమ్మెల్యే కు ప్రభుత్వ విప్ రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, దీనికి ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ విప్ గా తోడ్పాటు అందించాలని కోరారు. కాంగ్రెస్ నేతలు గజమాలతో సత్కరించారు. అనంతరం నేరుగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు..



భద్రాద్రి అభివృద్ది రాముడు ....మంత్రి తుమ్మల

- **మూడు ప్రభుత్వాల్లో మంత్రిగా నేషనల్ హైవే**
- **హై లెవల్ బ్రిడ్జి లు.....గోదావరి వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణం..**
- **2003 తెలుగుదేశం పాలనలో మంత్రిగా విజయవాడ జగదల్ పూర్ నేషనల్ హైవే ఏర్పాటు..**
- **2015 కేసీఆర్ పాలనలో మంత్రిగా గోదావరి వద్ద నూతన బ్రిడ్జి కి శంకుస్థాపన...**
- **2023 కాంగ్రెస్ పాలనలో మంత్రిగా**

నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవం కు సన్నద్ధం..

- **2003 నుంచి 2023 వరకు ఇరవై ఏళ్ల లో మూడు ప్రభుత్వాల్లో మంత్రిగా తుమ్మల తనదైన ముద్ర.**
- **దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధి పై మంత్రి తుమ్మల ప్రత్యేక శ్రద్ధ..**

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

River Godavari at KM
NH-221 (New NH-30) From KM
Section)
By
Nitin Gadkari Ji
Minister Of Road Transport & Highways and Shipping
Presided Over by
Tummala Nageshwar Rao Garu
Minister for Roads & Buildings
Guests of Honour
In The Gracious Presence of

మూడు ప్రభుత్వాలు ..మూడు పార్టీలు.....ముగ్గరు ముఖ్యమంత్రులు కానీ మంత్రి మాత్రం ఆయనే.2003 నుంచి 2023 వరకు తెలుగుదేశం పాలన....టీఆర్.ఎస్ పాలన ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ..చంద్రబాబు.. కేసీఆర్ ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో మంత్రిగా అరుదైన అవకాశం దక్కిన నేత తుమ్మల నాగేశ్వర్ రావు.దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి అభివృద్ధి పట్ల మంత్రిగా తుమ్మల తనదైన ముద్ర వేసారు.ఇరవై ఏళ్ల క్రితం చంద్రబాబు క్యాబినేట్ లో మంత్రిగా విజయవాడ జగదల్ పూర్ నేషపల్ హైవే ఏర్పాటు చేయగా...కేసీఆర్ క్యాబినేట్ లో మంత్రిగా గోదావరి వద్ద నూతన బ్రిడ్జి కి శంకుస్థాపన చేసారు.ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో మంత్రిగా నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవం కు సన్నద్దం అవుతుండగా ...భద్రాద్రి అభివృద్ది రాముడు గా చరిత్రలో నిలిచారు తుమ్మల.

భద్రాచలం ....సాక్షాత్తు శ్రీ రామ చంద్రుడు నడయాడిన పుణ్యభూమి.అయోధ్య రాముని జన్మ భూమైతే భద్రాచలం రాములు వారు సీతమ్మ తల్లితో వనవాసం చేసిన కర్మభూమి.శ్రీ మహావిష్ణువు వైకుంఠం నుంచి భూలోకానికి శ్రీ రాముడు గా అవతారం చెంది వచ్చి కొలువైన భూ లోక వైకుంఠం భద్రాచలం.తానీషా కాలంలో 1664 ప్రాంతంలో భక్త రామదాసు ప్రభుత్వ సొమ్ముతో రామాలయం నిర్మాణం చేసి చరిత్రలో నిలిచారు.ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలం అభివృద్ధి లో తనైదన ముద్ర వేసారు మంత్రి తుమ్మల.

భద్రాచలం డివిజన్ అభివృద్ధి కోసం హై లెవల్ బ్రిడ్జి ల నిర్మాణం రహదారుల నిర్మాణంతో ఆదివాసీ లను అభివృద్ధి బాట పట్టించి నాగరిక సమాజం వైపు నడిపించారు తుమ్మల..

2003 లో విజయవాడ జగదల్ పూర్ నేషనల్ హైవే ఏర్పాటు..

2003 లో నాటి చంద్రబాబు పాలనలో ఆర్ అండ్ బీ మంత్రిగా ఉన్న తుమ్మల వాజ్ పేయి మంత్రి వర్గంలో మంత్రిగా ఉన్న బీ సీ ఖండూరీ ని ఒప్పించి జగదల్ పూర్ టూ విజయవాడ నేషనల్ హైవే సాధించారు.భద్రాచలం కు భక్తులు పెద్ద ఎత్తున వచ్చేలా రహదారులు కనెక్టివిటీ ముఖ్యమని భావించిన తుమ్మల నాటి సీఎం చంద్రబాబు తో మాట్లాడి కేంద్ర మంత్రులకు ప్రపోజల్స్ పెట్టి పట్టుబట్టి సాధించారు.జగదల్ పూర్ వరకు ఉన్న హైవే ను భద్రాచలం మీదుగా విజయవాడ వరకు కనెక్టివిటీ సాధించారు.

గోదావరిపై నూతన వారధికి శంకుస్థాపన

భద్రాచలం రామాలయం వచ్చే భక్తులు సంఖ్య ఏటికేడు పెరుగుతూ ఉంది.పెరుగుతున్న వాహనాల రద్దీ ని ద్రుష్టిలో పెట్టుకొని గోదావరిపై రెండో వారధి నిర్మాణం 2015 లో కేసీఆర్ పాలనలో మంత్రిగా తుమ్మల శంకుస్థాపన చేసారు.గత ఐదు ఏళ్లుగా తుమ్మల ప్రభుత్వంలో లేక పోవడంతో నూతన బ్రిడ్జి నిర్మాణం నత్తనడక సాగుతుంది.ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు పర్యవేక్షణ చేసి పనులు వేగవంతం చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఉగాది నాటికి నూతన వారధి ప్రారంభోత్సవం కు సన్నద్ధమవుతున్నారు.

నూతన బ్రిడ్జి కి శంకుస్థాపన చేసీన తుమ్మలే మళ్లీ మంత్రిగా ప్రారంభోత్సవం నాటికి మంత్రిగా ఉండటంతో భద్రాచలం డివిజన్ వాసులు తుమ్మల కు భద్రాచలం కు ఉన్న అనుబంధం పై చర్చించుకుంటున్నారు.

భద్రాద్రి అభివృద్ది రాముడు మంత్రి తుమ్మల.

.భద్రాచలం లో రామాలయం నిర్మాణం చేసి భక్త రామదాసు చరిత్రలో నిలిస్తే ....భద్రాచలం డివిజన్ లో అభివృద్ధి రాముడు గా తుమ్మల చరిత్రలో నిలిచారని భద్రాద్రి వాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు..భద్రాచలం నుంచి ఏపీ ఒడిషా వెళ్లే జాతీయ రహదారి లో కూనవరం వద్ద గోదావరి శబరి సంగమం వద్ద హై లెవల్ బ్రిడ్జి తెలుగుదేశం పాలనలో నిర్మాణం చేసారు..భద్రాచలం నుంచి చర్ల వెళ్లే ప్రధాన రహదారిలో తాలిపేరు వద్ద హై లెవల్ బ్రిడ్జి తెలుగుదేశం పాలనలో నిర్మాణం చేసారు...భద్రాచలం వద్ద గోదావరి జలప్రళయం గండం లేకుండా చంద్రబాబు పాలనలో కరకట్ట నిర్మాణం చేసారు.కేసీఆర్ పాలనలో వెంకటాపురం వద్ద గోదావరి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేసారు..భద్రాద్రి శ్రీ రాముని ఆశీస్సులతో ఎన్టీఆర్ నాకు రాజకీయ జన్మ ఇచ్చారని ఆ శ్రీ రామచంద్రుని దయతో ప్రజాసేవ చేసే భాగ్యం దక్కిందని అభివృద్ధి సంక్షేమ ఫలాలు దక్కక అనాగరిక జీవితంలో ఉన్న ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేలా రహదారులే ప్రగతి బాటలు అని నమ్మి రహదారులు వంతెనల నిర్మాణంతో భద్రాచలం డివిజన్ ను అభివృద్ధి బాట పట్టించారు తుమ్మలఆదివాసీల గూడాల్లో కొండ కోనల్లో ఉన్న ఆదివాసీ గిరిజనులను నాగరిక త వైపు నడిపించిన మహార్షి గా మంత్రి తుమ్మల చరిత్రలో నిలిచారు.

₹70,000/-
K. SRINIVASA TEJA

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం...

ఖమ్మం/ వైరా డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

వైరాకు చెందిన కొదుమూరి శ్రీనివాస తేజ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. చదువులో మొదటి నుంచి ప్రతిభ కలిగిన విద్యార్థి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు 461/470 మార్కులు సాధించాడు. కానీ దిగువ మధ్య తరగతి కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. సంస్థ ప్రతినిధి గంధం భావన వెన్నెల 70 వేల రూపాయల చెక్కును శ్రీనివాస తేజకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చంద్ర తులసి, సింగు బద్రి, జయంత్, రంగా కమల్, తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రభుదాస్ దంపతులను ఘనంగా సన్మానించిన పొంగులేటి ప్రధాన అనుచరుడు మల్లి బాబు యాదవ్

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

కామేపల్లి: ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకయ్య విజయం కోసం విశేష కృషి చేసిన కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన పాస్టర్ ప్రభుదాస్(దొడ్డిగర్ల కోటయ్య)ను పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకునే మంచి వ్యక్తి ప్రభుదాస్ కి సన్మానం జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ఈ రాష్ట్రానికి మంచి జరగాలని, కాంగ్రెస్ పార్టీ గెలవాలని తన బాధ్యతగా భావించి,ప్రతి ఒక్కరిని చైతన్యపరచారని, ప్రభుదాసు దంపతులను ప్రత్యేకం గా అభినందించారు.

పార్టీ గెలుపు కోసం, పార్టీ అధికారంలో రావడం కొరకు ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విజయం కొరకు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పాస్టర్ ప్రభుదాస్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖసొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు,మాజీ సర్పంచ్ బానోతునరసింహ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్, మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు ప్రభుదాస్ దంపతులను సన్మానించారు.


ఉచిత కంటి వైద్య మెగా శిబిరం

అన్నారుగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం హనోకు ఐకేర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకుని కళ్ళద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్టులు ఆనాకర్ రావు, మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, షేక్. యాకూబ్ పాషా, పాస్టర్స్ ఏసురత్నం, జేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ 50 ఏండ్ల స్వర్ణోత్సవాలతో నిత్యాన్న ప్రసాదం 50వ రోజుకు చేరింది

లైన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాలాజీ అండ్ టీం

మంచిర్యాలబ్యూరో,డిసెంబరు17, (అక్షరం న్యూస్): లైన్స్ క్లబ్ మంచిర్యాల్ 50 సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రస్థానం"స్వర్ణోత్సవాలు"జరుపుకుంటున్నా శుభ సందర్భంలో ఈ ఏడాది అక్టోబర్29న మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్ లో ఉన్న మాతా శిశు కేంద్రంలో"ఉచిత నిత్యాన్న ప్రసాదం"అనే బృహత్తర సేవా కార్యక్రమం ప్రారంభించారు.ఆ సేవా ప్రోగ్రాం ఆదివారంతో 50వ రోజుకు చేరింది.ఆ తరుణంలో లైన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాలాజీ,కార్యవర్గ సభ్యులతొ ఆరోజు సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ..లైన్స్ క్లబ్ మంచిర్యాల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంబంధిత కార్యక్రమం పట్టణానికి దూరంగా ఉన్నటువంటి మాతా శిశు కేంద్రంలో వైద్యం కోసం మంచిర్యాల జిల్లానే కాకుండా పక్క జిల్లాలలోని మారుమూల గ్రామాల నుంచి కూడా పేద ప్రజలు వైద్య నిమిత్తము ఆసుపత్రికి వస్తున్నా దృష్ట్యా అక్కడ భోజనం సదుపాయము లేక ఇబ్బంది పడుతున్నా పరిస్థితిలు తెలుసుకోవడంతో ప్రతి రోజుకు 200 మందికి ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయాన్ని లైన్స్ క్లబ్ సభ్యుల సహాయ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.కాగా ఆ కార్యక్రమాన్ని365 రోజులు అంటే సంవత్సరం పాటు నిర్వహిస్తామని దాంతో రోజుకు 5000 రూపాయలు వ్యయంతో చేపడుతున్నా అలాంటి సేవాలో లైన్స్ క్లబ్ సభ్యులే కాక ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల బృందం వివిధ వర్గాల ప్రజలు తమ వంతుగా సహాయ-సహకారాలు అందించాలని కోరారు.ఆ సమావేశంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ బాలాజీ,కార్యదర్శి వెంకటేశ్వర్లు,ట్రస్ట్ చైర్మన్ లయన్ జి.శ్యాంసుందర్రావు,కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి,రీసన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ కేసుగుణాకర్ రెడ్డి,జోన్ చైర్ పర్సన్స్ లైన్ డేగ బాబు,లయన్ రామచందర్,సీనియర్ లైన్ మెంబర్స్ లయన్ వి.మధుసూదన్ రెడ్డి,లయన్ ఎం.రామాంజనేయులు, లయన్ వి.వినయ్ కుమార్,లయన్ పి.హనుమంతరావు, లయన్ ఇరుకుల ఆనంద్,లయన్ డాక్టర్ చంద్ర దత్,లయన్ డాక్టర్ రమణ,లయన్ డాక్టర్ అన్నపూర్ణ, లయన్ గుండా శ్రీనివాస్,లయన్ తేజ ప్రసాద్,లైన్స్ క్లబ్ గర్మిళ్ల అధ్యక్ష కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ ఆలయ చైర్మన్ పీఠం ఎవరికి..!?

- **బ్రహ్మోత్సవాల సందర్భంగా చైర్మన్ పదవికి తీవ్ర పోటీ..**
- **ఆశాభావంతో పలువురు కాంగ్రెస్ నాయకులు**

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 17 (అక్షరం న్యూస్):

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చేనెల ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ చైర్మన్ పదవికి పోటీ రసవత్తరంగా సాగుతోంది. గత ప్రభుత్వంలో పనిచేసిన పాలకమండలి పదవీకాలం అక్టోబర్ లో ముగియడంతో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ చైర్మన్ పదవి కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు పొన్నాల మురళి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, మండల నాయకులు ఆదరి రవీందర్, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల రమేష్ పోటీ పడుతున్నారు. గతంలో ఆలయ కమిటీ చైర్మన్ గా పనిచేసిన సీనియర్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా సైతం ఆశాభావంతో ఉన్నారు.కాగా ప్రధానంగా ముగ్గురు పోటీలో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. దీంతో ఎవరికి వారు జోరుగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తూ కొత్తకొండ ఆలయ చైర్మన్ పదవి తప్పక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద చైర్మన్ పదవి పై ఆశ పెట్టుకున్న నేతలంతా ఎవరికి వారే తామే చైర్మన్ అవుతామనే ఆలోచనలతో ఉన్నారు. చైర్మన్ పదవి పై ఆశాభావంతో ఉన్న కాంగ్రెస్ నాయకులు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు పొందేందుకు ఎదురుచూస్తున్నారు. దీంతో కొత్తకొండ ఆలయ చైర్మన్ పదవి పై సర్వత్ర ఆసక్తి నెలకొని ఉంది. ఇదిలా ఉండగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన ఒక ప్రముఖ నాయకుడికి ఆలయ చైర్మన్ పదవి దక్కుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అనుమతితో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీని నియమిస్తారో, లేక శాశ్వత కమిటీని నియమిస్తారో తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా తీవ్ర ఉత్కంఠను రేపుతున్న కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో కాస్త వేచి చూడాల్సిందే. కొత్తగా ఏర్పడే ఆలయ కమిటీ చైర్మన్, పాలకమండలి స్వామి వారి గుడి అభివృద్ధికి సహకరించేవారు అయితే బాగుంటుందని పలువురు భక్తులు చర్చించుకుంటున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609